# తొలివార్త
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
www.tolivaartha.com
www.epaper.tolivaartha.com








ప్రచురణ : రంగారెడ్డి | ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ | సంపుటి : 02 | సంచిక : 168 | శనివారం 24 - 10 - 2026 | వెల : 4/- | పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial


# తుమ్మిడిహెట్టిపై త్వరలోనే
# మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తుమ్మిడిహెట్టిపై త్వరలోనే మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు
- అక్టోబర్ 23 తర్వాత మహారాష్ట్ర సీఎంతో చర్చలు జరపనున్నట్లు వెల్లడి
- సాగునీటి రంగంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం
- బ్యారేజీ ఎత్తు, ముంపు ప్రభావంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచన
- డిండి, అచ్చంపేట ఎత్తిపోతల పథకాల పనులను వేగవంతం చేయాలని ఆదేశాలు
- శ్రీశైలం నుంచి అదనపు నీటిని తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచన



**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 23 :**
తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంపై మహారాష్ట్ర ప్రభుత్వంతో త్వరలోనే చర్చలు జరపనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడణవీస్ సూత్రప్రాయంగా అంగీకరించారన్న సీఎం రేవంత్‌రెడ్డి చర్చల్లో 152 మీటర్ల ఎత్తున తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి ఒప్పించేందుకు అవసరమైన పూర్తి వివరాలను సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు ఆటంకం లేకుండా డిండి, అచ్చంపేట ఎత్తిపోతల ప్రాజెక్టులకు నీటిని ఎత్తి పోసేందుకు శ్రీశైలం నుంచి అదనంగా నీటిని సమకూర్చుకునేలా పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణంపై మహారాష్ట్ర ప్రభుత్వంతో త్వరలో జరిగే చర్చలకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈనెల 23 తర్వాత చర్చలకు ఆహ్వానిస్తానని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఇటీవల సూత్రప్రాయంగా తెలిపారని సీఎం వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఎంసీహెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో తుమ్మిడిహెట్టి, డిండి, అచ్చంపేట ఎత్తిపోతల ప్రాజెక్టులపై ఇరిగేషన్ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తున బ్యారేజీ నిర్మిస్తే ఎంత నీటిని ఎల్లంపల్లి వరకు తెచ్చుకునే వీలుందనే - మిగతా 2 లో



# హైదరాబాద్‌లో తాగునీటి కొరతకు చెక్

- 'గ్రీన్ వాటర్' సరఫరాకు జలమండలి ప్రణాళిక
- హైదరాబాద్‌లో 'గ్రీన్ వాటర్' సరఫరాకు జలమండలి సన్నాహాలు
- తాగునీటి వనరులపై ఒత్తిడి తగ్గించడమే ప్రధాన లక్ష్యం
- కోకాపేటలో గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటుకు పరిశీలన
- నిర్మాణాలు, పరిశ్రమలకు శుద్ధి చేసిన నీటిని అందించే యోచన
- నీటి నాణ్యత, సరఫరాపై కఠిన నిబంధనలకు అధికారులకు ఆదేశాలు

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 23 :**
హైదరాబాద్‌లో పెరుగుతున్న నీటి అవసరాలు, తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు జలమండలి వినూత్న ప్రణాళికతో - మిగతా 2 లో

# దేశ రాజకీయాల్లో కేసీఆర్ చక్రం తిప్పే రోజులు వస్తున్నాయి




- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- దేశ రాజకీయాల్లో కేసీఆర్ కీలకమయ్యే రోజులు వస్తున్నాయని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డి పాలన తాత్కాలికమేనని, త్వరలో కేసీఆర్ సీఎం అవుతారని ధీమా
- కాంగ్రెస్, బీజేపీయేతర కూటమి దేశంలో కీలకపాత్ర పోషిస్తుందని జోస్యం
- కరెంట్ కోతలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వంపై విమర్శలు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు యువత గుణపాఠం చెబుతుందన్న కేటీఆర్

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 23 :**
దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక పాత్ర పోషించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ఆయన జాతీయ స్థాయిలో చక్రం తిప్పే సమయం ఆసన్నమైందని - మిగతా 2 లో

# ఏఐతో భారత్‌కు పెను ముప్పు

- మైక్రోసాఫ్ట్ ఏఐ నిపుణుడి హెచ్చరిక
- సైబర్ దాడుల్లో ప్రపంచంలో భారత్ ఏడో టార్గెట్ అని తెలిపిన నికోలస్ బట్స్
- ఆసియాలో అత్యధిక దాడులు ఎదుర్కొంటున్న మూడో దేశమని వెల్లడి
- ఏఐ సాయంతో చైనా నుంచి రాన్సమ్‌వేర్, గూఢచర్య దాడులు జరుగుతున్నాయని హెచ్చరిక



**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 23 :**
సైబర్ దాడుల విషయంలో భారత్‌కు పెను ప్రమాదం పొంచి ఉందని టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఏఐ, సైబర్‌సెక్యూరిటీ పాలసీ డైరెక్టర్ నికోలస్ బట్స్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా సైబర్ దాడులకు అత్యధికంగా గురవుతున్న దేశాల్లో భారత్ ఏడో స్థానంలో ఉండగా, ఆసియాలో మూడో - మిగతా 2 లో

# విభజన శక్తులపై ఐక్యంగా పోరాడాలి



- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- వికసిత్ భారత్ 2047 దిశగా అడుగులు వేయాలి
- సమాజంలో తలెత్తుతున్న కొత్త సవాళ్లు, రుగ్మతలను ఎదుర్కోవడంతో పాటు దేశాన్ని విభజించే శక్తులకు వ్యతిరేకంగా ప్రజలంతా ఏకం కావాలని ప్రధాని నరేంద్రమోదీ పిలుపునిచ్చారు

**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 23 :**
విభజన శక్తులకు వ్యతిరేకంగా సమాజాన్ని ఏకం చేయాలని, ఆత్మనిర్భరత వైపు పౌరులను ప్రేరేపించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం పిలుపునిచ్చారు. ప్రస్తుత సమాజంలో తలెత్తుతున్న రుగ్మతలు, - మిగతా 2 లో

# బంగ్లాదేశ్ జైళ్లలో మగ్గుతున్న భారతీయులు



- శిక్ష పూర్తయినా విడుదలలో జాప్యం
- బంగ్లాదేశ్ జైళ్లలో 400 మందికి పైగా విదేశీ ఖైదీలు
- వీరిలో సగానికి పైగా భారతీయులే.. మొత్తం 238 మంది
- శిక్ష పూర్తయినా 168 మంది విడుదల కాలేదని మీడియా కథనం
- గుర్తింపు వివరాలు సరిగా లేవంటున్న భారత రాయబార కార్యాలయం
- ఖైదీల విడుదలలో జాప్యంతో బంగ్లా ప్రభుత్వానికి అదనపు భారం

**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 23 :**
బంగ్లాదేశ్‌లోని వివిధ జైళ్లలో డ్రగ్స్, మానవ అక్రమ రవాణా, బంగారం స్మగ్లింగ్ వంటి తీవ్రమైన నేరారోపణలపై 407 మంది విదేశీయులు శిక్ష అనుభవిస్తున్నారు. - మిగతా 2 లో



# నేడు ఢిల్లీకి చంద్రబాబు

- ఒక్క రోజు ఢిల్లీ పర్యటనకు చంద్రబాబు
- అర్ధరాత్రికి మళ్లీ అమరావతికి చేరుకోనున్న సీఎం
- కేంద్ర పెద్దలను కలిసే అవకాశం

**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 23 :**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఇది కేవలం ఒక్కరోజు పర్యటన మాత్రమే కావడం గమనార్హం. రేపు మధ్యాహ్నం అమరావతి నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి, అక్కడ అధికారిక కార్యక్రమాలు ముగించుకుని అదే రోజు - మిగతా 2 లో

# అమెరికాయే ప్రపంచంలో అత్యంత బలహీన దేశం




- ఇరాన్ ప్రతినిధి ఇలాహీ
- ప్రపంచంలో అత్యంత బలహీనమైన దేశం అమెరికాయేనని తేలిపోయిందని వ్యాఖ్య
- ఇరాన్‌లో పాలన మార్పు సహా మూడు లక్ష్యాలలోనూ యూఎస్ విఫలమైందని వెల్లడి
- ఇరాన్ ను ఏమీ చేయలేకపోయారని వ్యాఖ్యలు

# కూటమిలో సీట్ల సర్దు'పాట్లు'

- చంద్రబాబుతో ప్రత్యేకంగా సమావేశమైన పవన్‌కల్యాణ్, మాధవ్
- స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసిన వేళ, కూటమి పార్టీల మధ్య సమన్వయమే కీలకంగా మారింది
- సీఎం చంద్రబాబుతో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు
- చంద్రబాబుతో ప్రత్యేకంగా సమావేశమైన పవన్‌కల్యాణ్



**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 23 :**
స్థానిక పోరులో సీట్ల లెక్కలు కూటమి నేతలకు అసలు పరీక్షగా మారాయి. ఆశావహుల ఒత్తిళ్లు, రెబల్స్ బెడద, మిత్రపక్షాల డిమాండ్ల మధ్య సీట్ల సర్దుబాటుపై చంద్రబాబు, పవన్ కల్యాణ్, మాధవ్ కసరత్తు చేశారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో ఎవరికి ఎంత వాటా స్థానిక బలాబలాల ప్రాతిపదికన పంపకాలు ఎలా ఉండబోతున్నాయి అన్నది ఇప్పుడు కూటమి రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. పవన్‌తో భేటీ తర్వాత చంద్రబాబు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తోనూ ప్రత్యేకంగా సమావేశమవడంతో సీట్ల సర్దుబాటుపై చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసిన వేళ, కూటమి పార్టీల మధ్య సమన్వయమే కీలకంగా మారింది. సీఎం నివాసంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ముఖ్యమంత్రి - మిగతా 2 లో

# ఏపీలో ముగిసిన 'పరిషత్' ఎన్నికల నామినేషన్ల ఘట్టం

- 25న తుది జాబితా ప్రకటన
- రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది
- 659 జడ్పీటీసీ స్థానాలు, 9,829 ఎంపీటీసీ స్థానాల్లో నామినేషన్ల దాఖలుకు ఇవాళ సాయంత్రం 5 గంటలకు గడువు ముగిసింది




**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 23 :**
రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది. 659 జడ్పీటీసీ స్థానాలు, 9,829 ఎంపీటీసీ స్థానాల్లో నామినేషన్ల దాఖలుకు ఇవాళ సాయంత్రం 5 గంటలకు గడువు ముగిసింది. దీంతో ఈనెల 25న ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల పరిశీలన, తుది జాబితా ప్రకటన ఉంటుంది. - మిగతా 2 లో

తొలివార్త

శనివారం 24 - 10 - 2026

# తుమ్మిడిహెట్టిపై త్వరలోనే మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు



**మొదటిపేజీ తరువాయి -** వివరాలను ఇరిగేషన్ అధికారులు సీఎంకు వివరించారు. బ్యారేజీ 152 మీటర్ల ఎత్తున నిర్మిస్తే సుమారు 2300 ఎకరాలు, 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే వెయ్యి ఎకరాల్లోపే ముంపు ప్రభావం ఉంటుందని అధికారులు తెలిపారు. మహారాష్ట్రలో ముంపు ప్రభావాన్ని అంచనా వేసుకొని సాధ్యమైనంత నీటిని తెచ్చుకునేందుకు వీలుగా ఈ బ్యారేజీని నిర్మించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఢిల్లీలో కేంద్ర జల సంఘం అధ్వర్యంలో జరిగిన రెండు రాష్ట్రాల అధికారుల సమావేశం వివరాలన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, సీడబ్ల్యూసీ కోరిన సమాచారాన్ని అందజేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు లక్ష్యంతో తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వంతో సానుకూల చర్చలు, సంప్రదింపులు జరగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. జల్ జంగిల్ జమీన్ నినాదంతో ఏళ్లకేళ్లు పోరాడిన అటవీ ప్రాంతవాసులందరికీ ఈ ప్రాజెక్టు ద్వారా మేలు జరిగేందుకు తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బ్యారేజీ ఎత్తుపై స్పష్టత వచ్చిన తర్వాత తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి వరకు నీటిని తెచ్చే ప్రాజెక్టు రూట్ డిజైన్లు, భూసేకరణపై దృష్టి సారించాలని ఇరిగేషన్ ఇంజినీర్లను సీఎం ఆదేశించారు. గతంలో 148 మీటర్ల ఎత్తుకు మహారాష్ట్ర అంగీకరించిందని అయితే అంత తక్కువ ఎత్తున బ్యారేజీ నిర్మిస్తే ఆశించినంత నీటిని తెచ్చుకునే వీల్లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అందుకే 152 మీటర్ల ఎత్తున బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు అవసరమైన సాంకేతిక నివేదికలు, నీటి లభ్యత, ముంపు విస్తీర్ణం, ఇతర అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధంగా ఉంచాలన్నారు. మహారాష్ట్రతో చర్చల సందర్భంగా తెలంగాణ నీటి అవసరాలు, వాదనలను సమర్థవంతంగా వివరించాలని సీఎం సూచించారు. ఇక దక్షిణ తెలంగాణలో డిండి ప్రాజెక్టుకు ఏదుల రిజర్వాయర్ నుంచి 0.5 టీఎంసీలు, అచ్చంపేట ఎత్తిపోతల పథకానికి 0.1 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ రెండు ప్రాజెక్టులకు అవసరమయ్యే 0.6 టీఎంసీల నీటిని శ్రీశైలం నుంచి అదనంగా సమకూర్చుకునే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శ్రీశైలం, నార్లాపూర్ నుంచి ఏదుల రిజర్వాయర్ వరకు అదనపు నీటిని లిఫ్ట్ చేసుకునేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎక్కడెక్కడ పంపులు, పంప్ హౌజ్‌లు అమర్చాలని, ఇప్పుడున్న కెనాల్స్, టన్నెల్ సిస్టమ్ సామర్థ్యం సరిపోతుందా లేదా ఎక్కడ కాల్వల సామర్థ్యం పెంచుకోవాలనే అంశాలపై ఇరిగేషన్ విభాగం వెంటనే అధ్యయనం చేసి అందుకు వీలైన డిజైన్లు తయారు చేసుకోవాలని సీఎం ఆదేశించారు. దీనివల్ల పాలమూరు ప్రాజెక్టు నీటి అవసరాలకు ఎలాంటి కోత పడదని సీఎం స్పష్టం చేశారు. పాలమూరు నీటి కేటాయింపులకు ఆటంకం లేకుండా ఏదుల నుంచి డిండి, అచ్చంపేట ప్రాజెక్టులకు నీటిని అందించేలా ఈ పనులు చేపట్టాలని ఆదేశించారు. డిండికి నార్లాపూర్ నుంచి నీటిని తీసుకోవాలా లేదా ఏదుల నుంచా అనే విషయంపై మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల ప్రతినిధుల అభ్యంతరాలు, విజ్ఞప్తులపై సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా నార్లాపూర్ నుంచి నీటిని తరలిస్తే ఎంత ఖర్చవుతుంది ఏదుల నుంచి నీటిని తీసుకుంటే ఎంత అంచనా వ్యయమవుతుందనే వివరాలన్నీ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనుకూలతలు, ప్రతికూలతలన్నింటినీ వివరించారు. మధ్యే మార్గంగా పాలమూరు ప్రాజెక్టు నీటికి ఇబ్బంది లేకుండా డిండి, అచ్చంపేట ఎత్తిపోతలకు నీటిని లిఫ్ట్ చేసేందుకు వీలుగా అదనపు నీటిని తెచ్చుకునే పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి చేసిన సూచనకు మంత్రులు మద్దతు తెలిపారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు ఆదిత్యనాథ్, మాణిక్‌రాజ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఇరిగేషన్ సీఈలు పాల్గొన్నారు.

# కూటమిలో సీట్ల సర్దు'పాట్లు'



**మొదటిపేజీ తరువాయి -** చంద్రబాబుతో ప్రత్యేకంగా సమావేశమై దాదాపు 40 నిమిషాల పాటు చర్చించుకున్నారు. ఎన్నికల తాజా పరిణామాలు, గ్రామీణ స్థానిక సంస్థల్లో సీట్ల పంపకాలపై ఇరువురు నేతలు చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే మూడు పార్టీలకు చెందిన ఆశావహులు తమకు అవకాశం ఉన్న స్థానాల్లో నామినేషన్లు దాఖలు చేయడంతో అభ్యర్థుల ఎంపిక, సీట్ల సర్దుబాటు వ్యవహారం అధినేతలకు సవాలుగా మారింది. ఇప్పటికే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి సీట్ల పంపకాల ఫార్ములా అమలైంది. మొత్తం 123 స్థానాల్లో జనసేనకు 24, బీజేపీకి 9 స్థానాలు కేటాయించారు. ఈ లెక్కన జనసేనకు దాదాపు 20 శాతం, బీజేపీకి 7 శాతం మేర వాటా దక్కింది. మరి ఇదే ఫార్ములాను ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ కొనసాగిస్తారా లేక గ్రామీణ ప్రాంతాల్లో పార్టీల బలం, స్థానిక రాజకీయ సమీకరణాలకు అనుగుణంగా సీట్ల కేటాయింపుల్లో మార్పులు చేస్తారా అన్నది చర్చనీయాంశంగా మారింది. గ్రామీణ స్థానిక ఎన్నికల్లో 30 శాతం సీట్లు కేటాయించాలని పవన్ కల్యాణ్ కోరినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. స్థానికంగా పార్టీల బలాబలాలను బట్టి సర్దుబాటు చేసుకుందామని చంద్రబాబు బదులిచ్చినట్లు సమాచారం. పవన్‌తో సమావేశం అనంతరం చంద్రబాబు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తోనూ విడిగా భేటీ అయ్యారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులకు కేటాయించాల్సిన సీట్లపై ఇరువురూ చర్చించినట్లు తెలుస్తోంది. దీంతో మూడు పార్టీల మధ్య సీట్ల పంపకాలపై ఏకాభిప్రాయం సాధించేందుకు అగ్రనాయకత్వం కసరత్తు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది. సీట్ల సర్దుబాటులో అసంతృప్తులు, రెబల్ అభ్యర్థుల బెడదే ఇప్పుడు ప్రధాన సవాలుగా కనిపిస్తోంది. నామినేషన్లు దాఖలు చేసిన ఆశావహుల్లో ఎవరికి అవకాశం కల్పించాలి సీటు దక్కని నేతలను ఎలా బుజ్జగించాలి అన్నది పార్టీల ముందున్న ప్రశ్న. నామినేషన్ల ఉపసంహరణ గడువులోగా అసంతృప్తులను సముదాయించి, రెబల్స్ పోటీని తగ్గించగలిగితేనే క్షేత్రస్థాయిలో కూటమి ఐక్యతను నిలబెట్టుకునే అవకాశం ఉంటుంది. పార్టీ శ్రేణుల ఆకాంక్షలు, స్థానిక రాజకీయ సమీకరణాలు, మిత్రపక్షాల ప్రయోజనాల మధ్య సమతుల్యత సాధించడంపైనే సీట్ల పంపకాల ఫలితం ఆధారపడి ఉంది. అధినేతల చర్చలు సర్దుబాటుకు మార్గం సుగమం చేస్తాయా ఇంకా కొన్ని స్థానాలపై సంప్రదింపులు కొనసాగుతాయా అన్నది రాజకీయ వర్గాల్లో ఉత్కంఠగా మారింది.

# ఏపీలో ముగిసిన 'పరిషత్' ఎన్నికల నామినేషన్ల ఘట్టం

**మొదటిపేజీ తరువాయి -**

రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది. నేడు చివరిరోజు ప్రధాన పార్టీల అభ్యర్థులు కోలాహలంగా నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల ఘట్టం చివరిరోజున పోలీసులు కేంద్రాల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నామినేషన్ల చివరి రోజు బాపట్ల జిల్లా చీరాల, పర్చూరు నియోజకవర్గాల్లో సందడి వాతావరణం నెలకొంది. చీరాలలో టీడీపీ, వైఎస్సార్సీపీ అభ్యర్థులు ర్యాలీగా వచ్చి ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు వేశారు. నెల్లూరు జిల్లా పరిషత్ చైర్మన్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఆయనకు మద్దతుగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి నామినేషన్ కేంద్రం వద్దకు వచారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు డివిజన్ పరిధిలో 7 మండలాల్లో ఎంపీటీసీ నామినేషన్లు పర్వం ప్రశాంతంగా సాగింది. కౌతాళంలో నామినేషన్ల దాఖలు కేంద్రాల వద్ద భారీ భద్రతను ఏర్పాటు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని నల్లచెరువు మండలం నుంచి కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా పరిటాల శ్రీరామ్ నామినేషన్ దాఖలు చేశారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే, జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు శ్రీరామ్‌తో కలిసి నామినేషన్‌కు వెళ్లారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో పురపాలక సంఘ ఎన్నికల నామినేషన్ దాఖలు సమయం పొడిగించడంతో కడప జిల్లా మైదుకూరులో వైఎస్సార్సీపీ అభ్యర్థులు నామినేషన్ వేశారు. పోలీస్ రక్షణ మధ్య ప్రత్యేక వాహనాల్లో నామినేషన్ కేంద్రం వద్దకు వచ్చి నామపత్రాలు సమర్పించారు. కడప జిల్లా వేంపల్లిలో నామినేషన్ వేసేందుకు ర్యాలీగా వెళ్తున్న వైఎస్సార్సీపీ శ్రేణులను విడాలమిట్ట కాలేజీ రోడ్డు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. వైఎస్సార్సీపీ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మార్కాపురం జిల్లా యర్రగొండపాలెంలో నామినేషన్ వేసేందుకు వెళ్లనీయడం లేదంటూ పెద్ద సంఖ్యలో వైఎస్సార్సీపీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. రహదారిపై బైటాయించారు. నామినేషన్ కేంద్రం వద్ద గుంపులు గుంపులుగా వెళ్లడం నిషేధమని అభ్యర్థి తనతో పాటు మరో ఇద్దరినీ అనుమతిస్తామని పోలీసులు సర్దిచెప్పారు. నామపత్రాలు సమర్పించే అభ్యర్థులను క్యూ లైన్ ద్వారా ఒక్కొక్కరిని లోపలికి పంపించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ముంచంగిపుట్టు మండలంలో నామినేషన్లు కోలాహలంగా సాగింది. అనకాపల్లి జిల్లా రోలుగుంట, రావికమతం, మాకవరపాలెం, గొలుగొండ ప్రాంతాల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు భారీగా నామినేషన్లు దాఖలు చేశారు. అంతకుముందు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. నామినేషన్లు వేసేందుకు ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఫిర్యాదులు వస్తే వెంటనే వారిని కాంటాక్ట్ చేసి నామినేషన్ వేసేందుకు అవసరమైన రక్షణ కల్పించాలని రిటర్నింగ్ అధికారులను, జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించింది. ఈ మేరకు జిల్లా ఎస్పీలు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఎస్పీలు, ఆర్వోలు గడువులోగా నామినేషన్లు వేయించేలా చూడాలని ఆదేశించింది. ఆయా జిల్లాల ఎస్పీలు, పోలీసులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఈమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేసింది.

# విభజన శక్తులపై ఐక్యంగా పోరాడాలి

**మొదటిపేజీ తరువాయి -** కొత్త సవాళ్లను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఢిల్లీలోని భారత మండపంలో అక్టోబర్ 23 నుంచి 25 వరకు జరగనున్న చిన్మయ అమృత్ మహోత్సవ్ గ్లోబల్ సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ ఈ మేరకు వ్యాఖ్యానించారు. చిన్మయ మిషన్ కేవలం ఒక సంస్థ మాత్రమే కాదని, అదొక ఆలోచనా విధానమని కొనియాడారు. భారత్ సంస్కృతికి జన్మస్థలమని, దేశ ఉనికికి పునాది అని ప్రధానమంత్రి అన్నారు. "గడిచిన దశాబ్దాల్లో కాలం మారింది. దేశం ముందు కొత్త సవాళ్లు తలెత్తాయి. కొత్త సామాజిక రుగ్మతలు బయటపడ్డాయి. ఈ రోజు, వాటిని పరిష్కరించే బాధ్యత మనందరిపై ఉంది. మనల్ని విభజించాలని చూసే శక్తులకు వ్యతిరేకంగా మనం సమాజాన్ని ఏకం చేయాలి. మన పౌరుల్లో ఆత్మనిర్భరత పట్ల అవగాహన కల్పించి, వారిలో స్ఫూర్తిని నింపాలి. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని సాధించాలనే సంకల్పంతో ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించాలి. ఈ లక్ష్యాల కోసం మనం మరింత చురుకుగా వ్యవహరించాలి. వ్యక్తిగత పురోగతి అనేది జాతీయ అభివృద్ధికి ఒక సాధనంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ సందర్భంగా స్వామి చిన్మయానంద బోధనలను, ఆధ్యాత్మిక వృద్ధిని దేశాభివృద్ధికి అనుసంధానించేందుకు ఆయన చేసిన కృషిని గుర్తు చేశారు. 'వయం రాష్ట్ర జాగృయామ్ పురోహితాః' అనే వేద మంత్రాన్ని చెబుతూ, దేశాన్ని చైతన్యవంతంగా, అభివృద్ధి చెందినదిగా మార్చేందుకు ప్రజలందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. "మిత్రులారా మన వేదాలు మనకు 'వయం రాష్ట్ర జాగృయామ్ పురోహితాః' అని పిలుపునిస్తున్నాయి. అంటే దేశ శ్రేయస్సును కోరుకునేవారిగా, మనం దేశాన్ని చైతన్యవంతంగా, అభివృద్ధి చెందినదిగా తీర్చిదిద్దాలి. స్వామి చిన్మయానంద తన జీవితాంతం ఈ మంత్రాన్నే స్ఫూర్తిగా తీసుకుని జీవించారు. ఆధ్యాత్మిక విషయాల గురించి ఆయన ఎంతటి అంకితభావంతో మాట్లాడేవారో, జాతీయ అంశాల గురించి కూడా అంతే ఉత్సాహంతో, స్పష్టతతో మాట్లాడేవారు. ఎందుకంటే మన దేశమే మన సంస్కృతికి జన్మస్థానం. పూజ్య గురుదేవ్ స్వామి చిన్మయానందను ఈ రూపంలో చూడటం, ఆయన హోలోగ్రాఫిక్ ప్రతిరూపంతో సంభాషించే అవకాశం లభించడంతో నేను 33 ఏళ్లు వెనక్కి ప్రయాణించినట్లు అనిపించింది. 1993లో వడోదరలో గురుదేవ్‌తో నా భేటీ, మా మధ్య జరిగిన సంభాషణలు, ఆయన చూపిన వాత్సల్యం, ఆయన ఆశీస్సులు అన్నీ ఈరోజు కళ్లముందు కదలాడాయి. ఈ అద్భుతమైన అనుభవాన్ని సాకారం చేసిన చిన్మయ మిషన్ సభ్యులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆ సంభాషణలో ప్రధానాంశం యువశక్తిని పెంపొందించడం, తద్వారా ఒక బలమైన, సమర్థమంతమైన భారతదేశాన్ని నిర్మించడంపైనే చర్చించాం. వారిని కలిసిన కొన్నేళ్లకే, ప్రజలు నన్ను గుజరాత్ ముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం కల్పించారు. భారతీయుల్లో తమ దేశం పట్ల ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే స్వామి చిన్మయానంద లక్ష్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. "ఈ దేశమే మన ఉనికికి పునాది. మన ఆధ్యాత్మిక పురోగతిని వ్యక్తిగత వికాసంతో అనుసంధానించాలని, దానిని దేశాభివృద్ధికి ఒక సాధనంగా మార్చుకోవాలని స్వామీజీ మనకు బోధించారు. భారతీయుల్లో దేశం పట్ల ఆత్మగౌరవాన్ని నింపడమే ఆయన లక్ష్యం. ఇదే ఉద్దేశంతో ఆయన 'గీతా జ్ఞాన యజ్ఞాన్ని' ప్రారంభించి, ఉపనిషత్తులు, వేదాంతం మన ఇతర శాస్త్రాల జ్ఞానాన్ని సామాన్య ప్రజల వరకు చేరవేశారు. ఆయన తీసుకున్న ఆ సంకల్పం ఫలితాలను ఇప్పుడు మనం చూడవచ్చు" అని ప్రధానమంత్రి మోదీ అన్నారు.

# నేడు ఢిల్లీకి వెళుతున్న చంద్రబాబు

**మొదటిపేజీ తరువాయి -** అర్ధరాత్రికి తిరిగి అమరావతి చేరుకుంటారు. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంలోని పలువురు ముఖ్య నేతలతో భేటీ అయ్యే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ అంశాలు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై చర్చించే వీలుంది. అలాగే ఢిల్లీలోని జన్‌పథ్‌లో జరగనున్న ఒక ప్రత్యేక అధికారిక కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని తెలుస్తోంది. అయితే, ఢిల్లీ పర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, ఎవరెవరితో సమావేశమవుతారనే వివరాలు అధికారికంగా వెలువడాల్సి ఉంది.

# బంగ్లాదేశ్ జైళ్లలో మగ్గుతున్న భారతీయులు

**మొదటిపేజీ తరువాయి -** వీరిలో సగానికి పైగా భారతీయులే ఉండటం గమనార్హం. శిక్షాకాలం పూర్తయినప్పటికీ, గణనీయమైన సంఖ్యలో భారతీయులు ఇంకా జైళ్లలోనే మగ్గుతుండటం ఆందోళన కలిగిస్తోంది. బంగ్లాదేశ్‌కు చెందిన ప్రముఖ ఆంగ్ల దినపత్రిక 'ది డైలీ స్టార్' కథనం ప్రకారం, ఆ దేశంలోని వివిధ జైళ్లలో మొత్తం 238 మంది భారతీయ ఖైదీలు ఉన్నారు. వీరిలో 168 మంది ఇప్పటికే తమ శిక్షాకాలాన్ని పూర్తి చేసుకున్నప్పటికీ, స్వదేశానికి పంపే ప్రక్రియలో జాప్యం కారణంగా వారు ఇంకా నిర్బంధంలోనే కొనసాగుతున్నారు. అయితే, ఈ గణాంకాలపై ఢాకాలోని భారత హైకమిషన్ భిన్నమైన వివరణ ఇచ్చింది. శిక్షాకాలం ముగిసి, స్వదేశానికి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న ధ్రువీకరించబడిన భారతీయుల సంఖ్య కేవలం 25 మాత్రమేనని హైకమిషన్‌లోని కాన్సులర్ వింగ్ అధికారి ఒకరు స్పష్టం చేశారు. బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ మొత్తం 121 మంది ఖైదీల జాబితాను పంపినప్పటికీ, అందులోని పలువురి వ్యక్తిగత వివరాలు అసంపూర్ణంగా ఉండటంతో జాతీయతను నిర్ధారించడం సవాలుగా మారిందని ఆయన పేర్కొన్నారు. సదరు ఖైదీలను కలిసేందుకు అనుమతి కోరామని, బంగ్లా విదేశాంగ శాఖ స్పందన కోసం వేచి చూస్తున్నామని ఆయన వివరించారు. భారతీయుల తర్వాత మయన్మార్‌కు చెందిన వారు 133 మందితో రెండో స్థానంలో ఉన్నారు. వీరితో పాటు నైజీరియాకు చెందిన ఆరుగురు, పాకిస్థాన్, మలేషియా దేశాలకు చెందిన వారు ముగ్గురు చొప్పున బంగ్లా జైళ్లలో ఉన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా విదేశీ ఖైదీలను ప్రత్యేక సెల్‌లలో ఉంచి, సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. శిక్ష పూర్తయినప్పటికీ ఖైదీలు విడుదల కాకపోవడతో నిర్వహణాపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇది ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతోందని జైలు అధికారులు చెబుతున్నారు.

# ఏఐతో భారత్‌కు పెను ముప్పు

**మొదటిపేజీ తరువాయి -**



స్థానంలో ఉందని ఆయన తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో ఈ దాడుల తీవ్రత మరింత పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలో జరిగిన 'ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్ 2026'లో ఆయన ఈ కీలక విషయాలు వెల్లడించారు. "భారత్‌కు ముప్పు చాలా వాస్తవమైనది. ఇది పదేళ్ల తర్వాత జరగబోయే ప్రమాదం కాదు, ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న భద్రతా సవాలు" అని ఆయన నొక్కిచెప్పారు. తాము ప్రతిరోజూ 165 ట్రిలియన్ల టెలిమెట్రీ సిగ్నళ్లను విశ్లేషిస్తామని, 5 మిలియన్ల కొత్త మాల్‌వేర్‌లను అడ్డుకుంటామని, అందుకే తమకు ఈ ముప్పుపై స్పష్టమైన అవగాహన ఉందని వివరించారు. భారత్‌కు పొంచి ఉన్న మూడు ప్రధాన ముప్పుల గురించి బట్స్ వివరిస్తూ, "చైనా కేంద్రంగా పనిచేస్తున్న 'స్టార్మ్ 3168' అనే రాన్సమ్‌వేర్ సంస్థ, ఏఐ ఏజెంట్లను ఉపయోగించి దాడులకు పాల్పడుతోంది. అలాగే, డేటా దొంగతనం, గూఢచర్యం లక్ష్యంగా చైనా ప్రభుత్వ ప్రేరేపిత 'స్టార్మ్ 0940' పనిచేస్తోంది" అని తెలిపారు. వీటితో పాటు, 'ఈవిల్‌టోకెన్స్' అనే సైబర్ ముఠా ఏఐ టూల్స్‌ను కేవలం 1,500 డాలర్లకే అమ్ముతోందని, దీనివల్ల 120 దేశాల్లో 10,000కు పైగా సంస్థలు ప్రభావితమయ్యాయని బట్స్ పేర్కొన్నారు. ఏఐని ఉపయోగించుకుని సైబర్ నేరగాళ్లు మరింత శక్తివంతంగా మారుతున్నారని తెలిపారు.

# అమెరికాయే ప్రపంచంలో అత్యంత బలహీన దేశం

**మొదటిపేజీ తరువాయి -** ఇరాన్‌తో జరుగుతున్న పోరాటంలో అమెరికా తన లక్ష్యాలను సాధించడంలో ఘోరంగా విఫలమైందని, ప్రపంచంలోనే అత్యంత బలహీనమైన దేశంగా అమెరికా నిలిచిందని ఇరాన్ సుప్రీం లీడర్ ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీమ్ ఇలాహీ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నిర్వహించిన ఒక సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై దాడులు ప్రారంభించిన సమయంలో అమెరికాకు మూడు ప్రధాన లక్ష్యాలు ఉన్నాయని, అయితే వాటిలో దేనినీ ఆ దేశం సాధించలేకపోయిందని ఆయన విమర్శించారు. "మొదటిగా, వారు ఇరాన్‌లో అధికార మార్పును కోరుకున్నారు. రెండోది, ఇరాన్‌ను ఐదు దేశాలుగా ముక్కలు చేయాలని కుట్ర పన్నారు. మూడోది, ఇరాన్ చమురు నిల్వలపై ఆధిపత్యం సాధించాలని భావించారు. కానీ, ఈ ప్రయత్నాలన్నీ దారుణంగా విఫలమయ్యాయి. వారు ఏమీ సాధించలేకపోయారు" అని ఆయన వివరించారు. కేవలం మూడు రోజుల్లోనే తమ లక్ష్యాలను చేరుకుంటామని అమెరికా పలు దేశాలతో ధీమా వ్యక్తం చేసిందని, కానీ అది సాధ్యం కాలేదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రపంచమంతా అమెరికాను అత్యంత శక్తివంతమైన దేశంగా భావించినప్పటికీ, వారు ఇరాన్‌ను కనీసం ఏమీ చేయలేకపోయారని పేర్కొన్నారు. టెహ్రాన్ సామర్థ్యాలు అప్పటివరకు వెల్లడి కాలేదని, కానీ ప్రస్తుతం ప్రపంచ దేశాలన్నీ ఇరాన్‌ను గౌరవిస్తున్నాయని తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీరుపై కూడా ఇలాహీ విమర్శనాస్త్రాలు సంధించారు. "ట్రంప్ ఉదయం 8 గంటలకు ఒక ప్రకటన, 8:30 గంటలకు మరొకటి, 9 గంటలకు వేరొకటి ప్రకటిస్తారు. సాయంత్రం, అర్ధరాత్రి సమయాల్లోనూ పొంతన లేని ప్రకటనలు చేస్తారు. కానీ ఆచరణలో వారు సాధించింది శూన్యం" అని అన్నారు. అమెరికా, ఇజ్రాయెల్ కూటమి కేవలం అమాయక ప్రజలను పొట్టనబెట్టుకోవడం, నివాస గృహాలు, విద్యా సంస్థలు, పరిశ్రమలను ధ్వంసం చేయడం తప్ప మరేమీ చేయలేదని ఆరోపించారు.

# దేశ రాజకీయాల్లో కేసీఆర్ చక్రం తిప్పే రోజులు వస్తున్నాయి



**మొదటిపేజీ తరువాయి -** ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ హడావిడి కొద్దిరోజులు మాత్రమేనని, ఆ తర్వాత మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంబర్‌పేట నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. తీవ్రమైన విద్యుత్ కోతల వల్ల రైతులు అల్లాడుతున్నారని, వారి కష్టాలను పట్టించుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఎల్‌నినో ప్రభావంపై నిపుణులు పది నెలల ముందే హెచ్చరించినప్పటికీ, ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయిన అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు మళ్లీ బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి హడావిడి మరికొద్దిరోజులు మాత్రమే ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు. జాతీయ రాజకీయాల గురించి ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో కాంగ్రెస్, బీజేపీయేతర పార్టీలే దేశంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయని కేటీఆర్ జోస్యం చెప్పారు. రాహుల్ గాంధీ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆశించిన ఫలితం ఉండదని, అటు ప్రధాని మోదీ పాలనలోనూ దేశానికి చేకూరిన ప్రయోజనం ఏమీ లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ నుంచి గెలిచిన ఎంపీలెవరూ పార్లమెంటులో గళం విప్పడం లేదని ఆయన దుయ్యబట్టారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు యువత తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాల వల్లే నేడు యువత రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి, కేవలం ప్రతిపక్షాలను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఆయన ఆరోపించారు.

# హైదరాబాద్‌లో తాగునీటి కొరతకు చెక్



**మొదటిపేజీ తరువాయి -** ముందుకొచ్చింది. ప్రస్తుతం ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో తాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా శుద్ధి చేసిన మురుగునీటిని (ట్రీటెడ్ వాటర్) నిర్మాణ పనులు, పారిశ్రామిక అవసరాలు, రోడ్ల శుభ్రత వంటి పనులకు అందించేందుకు 'గ్రీన్ వాటర్' సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. దీనికోసం నగర శివారులోని కోకాపేటలో ప్రత్యేకంగా ఒక గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తోంది. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే, అత్యంత విలువైన తాగునీటిని ఇతర అవసరాలకు వాడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. ఈ ప్రణాళిక అమలు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్‌రెడ్డి గురువారం కోకాపేటలో పర్యటించారు. అక్కడి నీటి నాణ్యత పరీక్షల ప్రయోగశాలను సందర్శించి, శుద్ధి చేసిన నీటి నాణ్యతను ఎలా పరీక్షిస్తున్నారు, ఏయే ప్రమాణాలు పాటిస్తున్నారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలంటే నాణ్యత విషయంలో రాజీ పడరాదని, నిరంతర పర్యవేక్షణ అత్యంత కీలకమని స్పష్టం చేశారు. జలమండలి అధికారులతో పాటు 'తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి' (టీజీఎస్‌పీసీబీ) అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నీటి పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. నీటి నాణ్యత పరీక్షల ఫలితాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఎండీ అశోక్‌రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీనివల్ల జలమండలి ప్రధాన కార్యాలయం నుంచే నీటి నాణ్యతను నేరుగా పర్యవేక్షించేందుకు వీలవుతుందని తెలిపారు. ఇందుకు అవసరమైన సాంకేతిక మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ఐటీ విభాగంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ విధానం వల్ల పర్యవేక్షణలో పారదర్శకత పెరగడమే కాకుండా సరఫరా వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించవచ్చని వివరించారు. గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌లో ట్యాంకర్లకు నీటిని నింపే ప్రక్రియపైనా అశోక్‌రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. ప్రతి ట్యాంకర్ సామర్థ్యాన్ని బట్టి నీటిని నింపేందుకు పరిమితులు విధించాలని ఆదేశించారు. ఏ ట్యాంకర్‌కు ఎంత నీటిని సరఫరా చేశారనే వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని, పరిమితికి మించి నీరు నింపకుండా ఆటోమేటిక్ కంట్రోల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. ట్యాంకర్లు నిండిన తర్వాత అదనంగా మిగిలే నీరు వృథా కాకుండా, దాన్ని తిరిగి సమీపంలోని చెరువుకు మళ్లించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు. ఈ గ్రీన్ వాటర్ అనేది తాగునీటికి ప్రత్యామ్నాయం కాదని, కేవలం తాగడానికి అవసరం లేని పనులకు మాత్రమే వినియోగించాలని జలమండలి అధికారులు స్పష్టం చేస్తున్నారు. నిర్మాణ రంగం, పరిశ్రమలు, రోడ్లపై దుమ్ము నియంత్రణ, పార్కులు, హరితహారం మొక్కల సంరక్షణ వంటి పనులకు ఈ నీటిని ఉపయోగించేలా ప్రజలను, సంస్థలను ప్రోత్సహించనున్నారు. ప్రస్తుతం కోకాపేటలో ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటుపై సాంకేతిక పరిశీలన జరుగుతోందని, త్వరలోనే దీని ఏర్పాటు, సరఫరా సామర్థ్యం వంటి పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

తొలివార్త
శనివారం 24 - 10 - 2026

# శరవేగంగా జరుగుతున్న గ్రామపంచాయతీ కార్యాలయం పనులు

**పర్యవేక్షిస్తున్న సర్పంచ్ మడకం మూలమ్మ**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 23 ( తొలివార్త ):** అశ్వాపురం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామపంచా యతీలో పంచాయతీ కార్యాలయం మంజూరైనది, భవన నిర్మాణ పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో కొన్ని సంవత్సరాలు పనులలో, జాప్యం జరిగింది. స్థానిక సర్పంచ్ మడకం మూలమ్మ చొరవ తీసుకొని ప్రజలకు గ్రామపంచాయతీ కార్యాలయం అందుబాటులో ఉండాలని,పై, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన అధికారులు, నూతన పంచాయతీ కార్యాలయం పనులు, పూర్తి అవ్వడానికి, నిధులు మంజూరు చేశారు. జిల్లా అభివృద్ధి శాఖ అధికారిని అనూష ఆదేశాలతో అశ్వాపురం మండల ఎంపీడీవో ముత్యాలరావు సూచనలతో, స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ మడకం మూలమ్మ, పర్యవేక్షణలో,గ్రామపంచాయతీ, కార్యాలయం పనులు శరవేగంగా జరుగుతున్నాయి, శుక్రవారం నాడు ఉదయం,వెంకటాపురం గ్రామంలో, నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయానికి(ప్రధాన ద్వారం) వద్ద,మొదటి గుమ్మం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మడకం మూలమ్మ, మరియు గ్రామ వార్డు సభ్యులు తాటి శ్రీను తాటి నరేష్, మండల ఆదివాసి యువజన నాయకులు, వార్డు సభ్యులు మడకం శరత్, గ్రామ పెద్దలు సోయం కృష్ణమూర్తి మడకం వెంకటేశ్వర్లు మడకం బద్రి, సోయం, నరేష్, మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు,పాల్గొన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న గ్రామపంచాయతీ ప్రజల చిరకాల కోరిక నూతన పంచాయతీ కార్యాలయం పనులు త్వరగా పూర్తయి గ్రామ,ప్రజలకు,అందుబాటులోకి రావాలని, గ్రామ అభివృద్ధికి మరింత దోహదపడాలని, గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.

### వామ్మో .....చింతిర్యాల ప్రభుత్వ పాఠశాలలో

# క్షుద్ర పూజలు భయాందోళనలో

**ఉపాధ్యాయులు, విద్యార్థులు**



**అశ్వాపురం అక్టోబర్ 23 ( తొలివార్త ):** వామ్మో..... చింతిర్యాల ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్ర, పూజలలు, నిర్వహించడంతో భయాందోళనలలో ఉపాధ్యాయులు విద్యార్థులు, క్షుద్ర పూజలు చేసినట్లు ఆనవాళ్లు కనిపించడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు.పాఠశాల వంటి విద్యాసంస్థల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం విద్యార్థుల మానసిక స్థైర్యంపై ప్రభావం చూపే అవకాశం ఉందని స్థానిక గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో జరిగిన సంఘటనపై ఉన్నత అధికారులు... స్పందించి చర్యలు తీసుకోవాలి.....ఈ ఘటనపై సంబంధిత విద్యాశాఖ అధికారులు, పోలీసు అధికారులు వెంటనే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. పాఠశాల ఆవరణను పరిశీలించి, అక్కడ కనిపించిన ఆనవాళ్లపై విచారణ చేపట్టి, బాధ్యులను గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాల భద్రతను పటిష్ఠం చేయాలని గ్రామంలోని ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

### విద్య ఉద్యోగ రంగాలలో

## కొండరెడ్ల ( పి వి టి జి ) కు ప్రథమ ప్రాధన్యత కల్పించాలి

**ఆదివాసి కొండరెడ్ల సంఘం అధ్యక్షులు**
**ముర్ల రమేష్ డిమాండ్**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 23 ( తొలివార్త ):** భద్రాచలం ఐ టి డి ఏ, ఏ ఓ, రాంబాబు కి వినతిపత్రం అందించిన కొండరెడ్లు కేంద్రప్రభుత్వం పర్టిక్యూలర్ల్య వెనరబుల్ ట్రైబల్ గ్రూపుగా గుర్తించిన కొండరెడ్లు దశాబ్దాల కాలం నుండి విద్య , ఉద్యోగ రంగాలలో పూర్తిగా వెనుకబడి ఉన్నారు. వారు దశాబ్ద కాలం నుండి ఇప్పుడు ఇప్పుడె విద్యారంగంలో ముందుకి వస్తున్నారుఅటువంటి కొండరెడ్లకు ఉన్నత విద్య అభ్యసించాలి అంటే ఇతరులతో పోటీపడలేక విద్యకు దూరం అవుతున్నారు తద్వారా నిరుత్సాహానికి గురి అయ్యి విద్యను మధ్యలోనే నిలిపివేస్తున్నారు . ఉద్యోగానికి అర్హత ఉన్నవారికి సైతం ఉద్యోగాలు రాని పరిస్తితి . కనుక విద్యకి , ఉద్యోగానికి అర్హత ఉన్నవారిని ప్రోత్సహిస్తూ విద్య , ఉద్యోగ రంగాలలో కొండరెడ్ల ( పి వి టి జి ) కు ప్రథమ ప్రాధన్యత కల్పించాలి . లేనిపక్షంలో కొండరెడ్లు సాజికంగా మరింత వెనుకబాటుకు గురి అవుతారు . అని ముర్ల రమేష్ అన్నారు . కొండరెడ్ల కు న్యాయం జరిగే వరకు పోరాడటం చేయలని పిలుపుని ఇచ్చారు . ఈ కార్యక్రమంలో చిప్పల కొమ్మి రెడ్డి , బొల్లి వెంకటేశ్వర రెడ్డి , గురుకుంట్ల బాబురెడ్డి , ఉప్పిశెట్టి రవీంద్రరెడ్డి , గోగుల మంగిరెడ్డి , పూసుకుంట మాజీ సర్పంచ్ ఉమ్మల దుర్గ , మామిడి జ్ఞానియల్ రెడ్డి ,ఉమ్మల నాగరాజురెడ్డి , చిప్పల వైశాలి రెడ్డి , బొల్లు శ్రీలత , బొల్లి సంతోష్ రెడ్డి , ఉమ్మల బంగారు వరప్రసాద్ రెడ్డి ఉమ్మల దీప్తి గురుకుంట్ల స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్ పద్మావతికి వినతిపత్రం అందజేత

**అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయండి**
**తెలంగాణ జన సమితి నాయకులు**



**బూర్గంపహాడ్, అక్టోబర్ 23 ( తొలివార్త ):** బూర్గంపహాడ్ మండలం లోని అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ జన సమితి పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బరగడి దేవదానం ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ పద్మావతి, కి వినతిపత్రం, సమర్పించారు.అర్హులైన 26 మంది లబ్ధిదారుల పూర్తి వివరాలతో కూడిన లీస్ట్ ను అందించారు.గతంలో కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, కోరామన్నారు. అధికారులు తక్షణమే స్పందించి పేదవారికి న్యాయం చేయాలని కోరారు.అవసరమైతే రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ద్రుష్టికి తీసుకెల్తామన్నారు.ఈ కార్యక్రమంలో శనగ వెంకటేశ్వర్లు,అర్హులైన లబ్ధిదారులు పాల్గొన్నారు.

## లైసెన్స్ ఫీజులు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించండి

**సర్పంచ్ తాటి వాణి వినతి**




**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు అక్టోబర్ 23 ( తొలివార్త ):** కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులందరూ తమ వ్యాపార లైసెన్స్ ఫీజులను సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని గ్రామపంచాయతీ సర్పంచ్ తాటి వాణి విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ పరిధిలోని వ్యాపారస్తులు నిబంధనల ప్రకారం తమ వ్యాపార లైసెన్సులను పొందడంతో పాటు, నిర్ణీత గడువులోగా లైసెన్స్ ఫీజులను చెల్లించాలని ఆమె కోరారు. వ్యాపారస్తులు చెల్లించే లైసెన్స్ ఫీజులు గ్రామపంచాయతీ ఆదాయ వనరుల్లో ముఖ్యమైనవని పేర్కొన్నారు. ఈ ఆదాయాన్ని నిబంధనలకు అనుగుణంగా గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు మరియు నిర్వహణ, తాగునీటి సరఫరా, ఇతర మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి అనేది ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధుల సమిష్టి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ప్రతి వ్యాపారస్తుడు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ గ్రామపంచాయతీకి సహకరించాలని కోరారు. వ్యాపారస్తుల భాగస్వామ్యం గ్రామ అభివృద్ధికి ఎంతో కీలకమని, అందరూ సమన్వయంతో ముందుకు వచ్చి కృష్ణసాగర్ గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహకరించాలని సర్పంచ్ తాటి వాణి

# పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

**కాంగ్రెస్ బి యల్ ఎ కోఆర్డినేటర్ సురభి రాజేష్ పిలుపు**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 23 ( తొలివార్త ):** అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని ములకలపల్లి మండల కాంగ్రెస్ బి యల్ ఎ కోఆర్డినేటర్ సురభి రాజేష్ పిలుపునిచ్చారు. ఆయన స్వయంగా పట్టభద్రుల ఓటు నమోదు చేసుకొని సంబంధించిన వివిధ ధృవ పత్రాలు ములకలపల్లి మండల డిప్యూటీ తహశీల్దార్ కు అందచేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, జాబ్ క్యాలెండర్, నైపుణ్యాభివృద్ధి, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు వంటి కార్యక్రమాలు యువత భవిష్యత్తుకు ఉపయోగపడేలా రూపొందించబడ్డాయని పేర్కొన్నారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారి ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ముఖ్యమని ఆయన అన్నారు. విద్యావంతులు సమాజాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసేందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని కోరారు.పట్టభద్రుల ఓటు,నమోదు,ప్రజాస్వామ్యంలో కీలకమైన భాగస్వామ్యం. అర్హత కలిగిన పట్టభద్రులందరూ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తమ ఓటును నమోదు చేసుకొని, తమ హక్కును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్ యన్ యస్ యు ఐ మండల అధ్యక్షుడు గుంట్రు సాయి యువజన కాంగ్రెస్ నాయకులు వెల్కమ్ వెంకటేష్ ముదిగొండ శివ యువకులు పొడియం అశోక్ పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

**తక్కువ నీటితో సాగు చేసే పంటలను ఎంపిక చేసుకోవాలి:**
**ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి**





**వలిగొండ, అక్టోబర్ 23 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఎల్‌నినో ప్రభావంతో రానున్న కాలంలో వర్షపాతం తగ్గి, ఉష్ణోగ్రతలు అధికంగా నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మండల పంచాయతీ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) జి. జలంధర్ రెడ్డి సూచించారు. తక్కువ నీటి వినియోగంతో సాగు చేయగల పంటలను ఎంపిక చేసుకోవడంతో పాటు, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా, ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో సర్పంచ్ రాపోలు గోపి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభకు ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావం, తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతల వల్ల వ్యవసాయ రంగంపై పడే ప్రభావాలను రైతులకు వివరించారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని అనువైన పంటలను సాగు చేయాలని, నీటిని వృథా చేయకుండా పంటల సంరక్షణకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఎదుళ్లగూడెం గ్రామంలో సర్పంచ్ కొంతం శ్రీను అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలోనూ ఎంపీడీవో పాల్గొని రైతులకు ఎల్‌నినో ప్రభావంపై అవగాహన కల్పించారు. రానున్న రోజుల్లో వర్షపాతం తగ్గే అవకాశాలను పరిగణనలోకి తీసుకొని తక్కువ నీటితో పండే పంటల రకాలను ఎంచుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకుంటూ స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. దాసిరెడ్డిగూడెంలో నిర్వహించిన గ్రామసభలో ఏపీఓ, వ్యవసాయ శాఖ ఏఈ, విద్యుత్ శాఖ ఏఈ, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి జోక్ అపర్ణ, రైతులు పాల్గొన్నారు. ఎదుళ్లగూడెం గ్రామసభలో ఏపీఓ, వ్యవసాయ శాఖ ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు. తక్కువ నీటి వినియోగం, నీటి పొదుపు పద్ధతుల అమలు ద్వారా వ్యవసాయంలో నష్టాలను తగ్గించుకోవచ్చని, వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని అధికారులు సూచించారు.

# మార్నింగ్ వాక్ లో ప్రజా సమస్యలపై గాంధీనగర్‌లో పర్యటించిన

**ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు**





**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 23 ( తొలివార్త ):** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్‌లో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పరిస్థితులను పరిశీలిస్తూ, ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గాంధీనగర్ ప్రాంత ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ వంటి అంశాలపై స్థానికులతో చర్చించారు. అదేవిధంగా, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి అర్హులైన పేద కుటుంబాల వివరాలు, ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి పరిస్థితులు, ఇళ్ల మంజూరు తదితర అంశాలపై స్థానిక ప్రజలతో మాట్లాడి వివరాలు సేకరించారు.సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, పేద కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం, మణుగూరు పట్టణ అభివృద్ధిని వేగవంతం చేయడం తన లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ ఏఈ, సంబంధిత అధికారులు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి.. పట్టభద్రుల ఓటే కీలకం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 23 ( తొలివార్త ):** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఓరుగంటి వీరయ్య భవన్ నందు విలేకరుల సమావేశంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు మాట్లాడుతూ,ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హత ఉన్న ప్రతి గ్రాడ్యుయేట్, తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, సూచిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకు నేందుకు అర్హులైన గ్రాడ్యుయేటర్లు, వచ్చే నెల నవంబరు 6 చివరి తేదీ కాబట్టి అర్హులైన వారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియలో పట్టబద్రుల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు దాన్ని బాధ్యతగా వినియోగించుకోవాలని, ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లాలలో, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి, గా, పోటీలో నిలబడ్డ రాం రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని గెలిపించుకోవాలని రమేష్ బాబు కోరారు. అదేవిధంగా,ఉన్నత విద్యను పూర్తి చేసిన పట్టభద్రులు తమ ఓటు హక్కును ఫాం -18 ద్వారా 2023 నవంబర్ నాటికి డిగ్రీ,లేదా దానికి సమానమైన డిప్లొమా పూర్తి చేసిన వారు ఓటరుగా నమోదు వచ్చే నెల నవంబర్ 6 తేదీ లోగా దరఖాస్తు చేసు కోవాలని ఆయన పేర్కొన్నారు.ఓటర్ ఐడి కార్డు,ఆధార్ కార్డు,డిగ్రీ / గ్రాడ్యుయేషన్ సర్టిఫికే ట్,పాస్పోర్ట్ సైజ్ ఫోటో,మొబైల్ నంబర్ తో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తూ ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు అర్హులైన వారికి విజ్ఞప్తి చేశారు.

## పోలీస్ స్టేషన్,ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 23 ( తొలివార్త ):** పినపాక నియోజకవర్గం లోని కరకగూడెం మండలంలో పోలీస్ స్టేషన్ ను శుక్రవారం సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్.. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ పీవీ ఎన్ రావు, సిబ్బంది. పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆటో సర్వీస్ సోషల్ వర్కర్ లతీఫ్.



**వైరా అక్టోబర్ 23 ( తొలివార్త ):** సిరిపురం కేజీ గ్రామంలో సోషల్ వర్కర్ లతీఫ్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆటో సర్వీస్ నిర్వహిస్తున్నారు. సిరిపురం కేజీ గ్రామానికి చెందిన తడికిమళ్ళ శిరీష అనే గర్భిణి స్త్రీని టెస్టుల నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లి, గోరంట్ల మునీశ్వరి సునీత కొమ్ము కళ్యాణి అనే గర్భిణీ స్త్రీలను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నుండి దిద్దిపూడి గ్రామంలో గర్భిణీ స్త్రీలు ఇంటి వద్ద జరిగింది. ఈ సందర్భంగా సోషల్ వర్కర్ లతీఫ్ మాట్లాడుతూ సమాజంలో ఎంతో కొంత సహాయ సహకారాలు అందించాలని సంకల్పంతో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా సమాజానికి ఎంతో కొంత సహాయ సహకారాలు అందించాలని పేద బడుగు బలహీన వర్గాల వారి కోసం పాటుపడాలని, తోటివారిపట్ల సహాయ సహకారాలు అందిస్తే మనకు కూడా ఆ భగవంతుడు ఎల్లవేళల వెంట ఉంటారని ఆయన తెలియజేశారు. సోషల్ వర్కర్ లతీఫ్ ఫోన్ నెంబర్ 9603747878 కి ఫోన్ చేయవలసిందిగా కోరారు.

## గ్రామాల్లో నీటి విలువ సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి



**తుర్కపల్లి, అక్టోబర్ 23 ( తొలివార్త ):** గ్రామాల్లో నీటి విలువ సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ ,వి బి హెచ్ ఓ శ్రీనాథ్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం చొక్లా తండ, రుస్తాపూర్ ,పెద్దతండ ,బబ్లు నాయక్ తండ లో గ్రామసభలను నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో రైతులు ఇబ్బంది పడకుండా తక్కువ నీటిని వినియోగించే పంటల సాగుకు ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. ప్రజలు సాగు విధానాలపై కలిగే ప్రభావాలను వివరించారు. వాతావరణ పరిస్థితుల్లో వచ్చే మార్పులు వర్షాభావం తగ్గే అవకాశాలు పంటకు కలిగే నష్టాలను తగ్గించుటకు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్ధవంతంగా వినియోగించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు గ్రామ అభివృద్ధికి తోడ్పడే పథకాల గురించి వివరించారు .నీటి విలువ సామర్థ్యాన్ని పెంపొందించుటకు నీటి గుంతలు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ,ఇట్టి పనులు చేపట్టడం వల్ల వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసి పట్టుకోవచ్చని బృగర్భ జలాలు పెంపునకు తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య రాజారాం నాయక్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, తాసిల్దార్ రవికుమార్ ,ఎం పి ఓ వెంకటేశ్వర్లు ,ఏపీవో ఎర్ర నారాయణ ,విద్యుత్ శాఖ సిబ్బంది, ఏ ఈ ఓ లు, పంచాయతీ కార్యదర్శులు ,,రైతులు పాల్గొన్నారు

# అక్రమార్కులకు కొమ్ముగాస్తున్న పాల్వంచ మున్సిపాలిటీ కమిషనర్

## ఆదివాసి సంఘాల జేఏసీ నాయకులు



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 23 ( తొలివార్త ):**పాల్వంచ మండలంలోని ఆదివాసి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసీ సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు వాసం రామకృష్ణ సత్యనారాయణ, వారు ఇరువురు మాట్లాడుతూ అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, హైకోర్టు ఆదేశాలను, ధిక్కరిస్తున్న కార్పొరేషన్ కమిషనర్,2019 మున్సిపాలిటీ చట్టంపై అవగాహన లేని అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలి.పాల్వంచ మండలం రెవెన్యూ గ్రామ సర్వే నెంబరు 444/1/31మూడు ఎకరాల విస్తీర్ణం గల భూమి రెవెన్యూ రికార్డు ప్రకారం నాటి నుండి నేటి వరకు ధరణి ,భూభారతి ఏదైతే రెవెన్యూ రికార్డుల ప్రకారం నేటి వరకు ఎర్రబోయిన ముత్తయ్య సన్నాఫ్ వెంకయ్య భూమిగా,9/9/2009 నా పంచనామా చేసి హద్దులు గుర్తించి ఎర్రబోయిన వెంకటేశ్వర్లు కు స్వాధీనం పరిచినారు.కొంతమంది మున్సిపల్ అధికారుల అండదండలతో అక్రమార్కులు కేసీఆర్ నగర గా సృష్టించి నిర్మాణాలు నిర్మించిన ఎడల మా భూమిలో ఎలా అక్రమ నిర్మాణాల నిర్మించుకుంటారని డబ్ల్యూ పీ నెంబరూ.33019 ఆఫ్, 2010 స్టేటస్కో ఆర్డర్ తెచ్చినందువలన మున్సిపాలిటీ అధికారులు కెసిఆర్ నగర్ కి ఎటువంటి పర్మిషన్లు ఇవ్వలేదని సమాచార చట్టం కింద వివరాలు,తెలియపరిచినారు.ప్రస్తుతం ఉన్నటువంటి కార్పొరేషన్ కమిషనర్ గత ముప్పై సంవత్సరాల నుండి ఎర్రబోయిన ముత్తయ్య భూమిలో నిర్మాణాలు చేసిన్నారని, హైకోర్టు ఆర్డర్ని ధిక్కరిస్తూ, అక్రమార్కులకు కొమ్ము కాస్తు తప్పుడు నివేదికలతో, భూ పట్టాదారులను భయభ్రాంతులకు గురిచేస్తున్న, కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ సమర్పిస్తున్న ఆర్జీలను పరిశీలన చేయకుండా సొంత నిర్ణయాలతో స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్, ప్రోద్బలంతో, టౌన్ ప్లానింగ్ అధికారి, మిషన్ భగీరథ డిఇ కుమ్మక్కై ఆదివాసి భూపట్టదారులను భయభ్రాంతుల గురిచేస్తున్నారు, కావున కార్పొరేషన్ కమిషనర్ గారిని సహకరిస్తున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి, 2019 మున్సిపాలిటీ చట్టం పైన అవగాహన లేకుండా, అధికార దుర్వినియోగ పాల్పడుతున్నారు ఆదివాసి సంఘం నాయకులు సోయం సత్యనారాయణ విలేకరుల సమావేశంలో తెలిపారు.హైకోర్టు ఉత్తర్వులు అనుసరించి ఏదైతే పట్టాదారి భూమిలో లాంటి అక్రమ కట్టడాలు అనుమతులు ఇచ్చినచో కోర్టు ధిక్కరణ కింద ఆమెపై చర్యలు తీసుకుంటామని ఆదివాసి సంఘ నాయకులు స్పష్టం చేశారు కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ ఐఏఎస్ అధికారిని వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కొత్తగూడెం కార్పొరేషన్లో ఆదివాసీలను మరియు నిరుపేదలను ఇబ్బందులు గురిచేస్తే కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసి సంఘ నాయకులు పొలిటికల్ జేఏసీ కన్వీనర్ వాసం రామకృష్ణ,+టూ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్, జిల్లా నాయకులు ఈసం ఉదయ్, పట్టాదారు వారసుడు కమిషనర్ బాధితులు ఎర్రబోయిన మోహన్ కృష్ణ, వాసం రాముల, ఎర్రబోయిన లక్ష్మి, ఎర్రబోయిన సుభద్ర, శ్రీను, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పరిశ్రమల్లో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి

## సీపీఎం డిమాండ్

### రెండు లక్షల ఉద్యోగాల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి




**చౌటుప్పల్, అక్టోబర్ 22 ( తొలివార్త ):**చౌటుప్పల్ మండలంలోని స్థానిక పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..చౌటుప్పల్ మండలంలో అనేక పరిశ్రమలు ఉన్నప్పటికీ స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు తగిన స్థాయిలో ఉద్యోగ అవకాశాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానికంగా పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నప్పుడు ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని పేర్కొన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల హామీని వెంటనే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, స్థానిక పరిశ్రమల యాజమాన్యాలతో చర్చించి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.స్థానిక నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు వారి ఉపాధి సమస్యలపై సీపీఎం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు చింతల సుదర్శన్,మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్, ఆదిమూలం నందీశ్వర్, పొట్ట శ్రీనివాస్,యెనమల్ల సంజీవ,మీసాల శీను, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమీక్ష

## రెండో విడత లబ్ధిదారుల ఎంపికపై అధికారులకు దిశ నిర్దేశం



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 23 ( తొలివార్త ):**పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు మణుగూరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు తీరు, మొదటి విడతలో మంజూరైన ఇళ్ల నిర్మాణాల పురోగతి, రెండో విడత లబ్ధిదారుల ఎంపిక, అర్హుల గుర్తింపు వంటి కీలక అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు.మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష,మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో, ఎన్ని ఇళ్లు పూర్తయ్యాయి, ఎన్ని నిర్మాణ దశలో ఉన్నాయి, ఇంకా ప్రారంభం కాని ఇళ్ల వివరాలు ఏమిటో మండలాల వారీగా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణంలో ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకం ద్వారా మంజూరైన ఇళ్లను సకాలంలో నిర్మించుకునేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై ప్రత్యేక దృష్టి,రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అధికారులకు సూచించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సమగ్ర సర్వే నిర్వహించి, సొంత ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలను గుర్తించాలని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హతలను పరిశీలించి, నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

### గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలను గుర్తించాలి

రెండో విడతలో ముఖ్యంగా గుడిసెల్లో నివసిస్తూ కనీస నివాస సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలను క్షేత్రస్థాయిలో గుర్తించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో సమగ్ర సర్వే చేపట్టి, సొంత ఇల్లు లేని కుటుంబాల వివరాలను సేకరించాలని తెలిపారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలి,నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుపై గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు సూచించారు. మొదటి విడత నిర్మాణాల పురోగతి, రెండో విడత లబ్ధిదారుల గుర్తింపు, గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల వివరాలు, అర్హతల పరిశీలన వంటి అంశాలపై సమగ్ర సమాచారాన్ని సేకరించి, ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని తెలిపారు. ప్రభుత్వం పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో నియోజకవర్గ స్థాయి గృహ నిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కలిసిన ప్రజలు




**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 23 ( తొలివార్త ):ప్రతి నిధి** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు... దసరా పండుగ పర్వదిన సందర్భంగా పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.

# పేదరికం అధికమించి పీజీ మెడికల్ లో రాణించిన డాక్టర్ రూత్ జాన్ పాల్



**ఖమ్మం అక్టోబర్ 23 ( తొలివార్త ):** ఖమ్మం నగరంలోని రమణ గుట్ట మురికివాడకు చెందిన కొయ్యల రూత్ జాన్ పాల్ పేదరికం అధికమించి వైద్య విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించారు. నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన ఆమె ఎన్నో కష్టనష్టాలను అవమానాలను ఎదుర్కొంటూ చదివే లక్ష్యంగా ముందుకు సాగారు. తల్లిదండ్రుల దగ్గర ఉంటూ హైస్కూల్ ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసిన అనంతరం వైద్య విద్యపై ఉన్న ఆసక్తితో ఖమ్మం కు చెందిన ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ కేవీ కృష్ణారావు తదితరుల సహకారంతో హైదరాబాదులో ఎంసెట్ కోచింగ్ తీసుకున్నారు. అనంతరం ఎంబీబీఎస్ పూర్తి చేసి హైదరాబాదులోని ఈఎస్ఐ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ విభాగంలో వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి తన ప్రతిభను చాటుకున్నారు. పేదరికం తన లక్ష్యానికి అడ్డు కాదని నిరూపించిన డాక్టర్ జాన్ పాల్ ను పలువురు అభినందించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించటంతో పాటు నిరుపేద విద్యార్థులకు అండగా నిలిచి సమాజ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించడమే తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

# వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చేతుల మీదుగా గాదె నర్సిరెడ్డికి ఆదర్శ రైతు అవార్డు

## హర్షం వ్యక్తం చేసిన రైతులు, ప్రజలు



**బూర్గంపహాడ్ అక్టోబర్ 23 ( తొలివార్త ):**వ్యవసాయ రంగంలో విశేష సేవలు అందిస్తూ, రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన గాదె నర్సిరెడ్డి అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. వ్యవసాయ రంగంలో ఆయన అందించిన సేవలను గుర్తిస్తూ 2025 కిసాన్ దివస్ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో ఆదర్శ రైతు అవార్డుకు ఎంపిక చేసి సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా గాదె నర్సిరెడ్డి ఈ పురస్కారాన్ని అందుకోవడం విశేషం.వ్యవసాయం కేవలం వృత్తి మాత్రమే కాదు.. ఎందరో కుటుంబాలకు జీవనాధారం. రైతు కష్టపడితేనే సమాజానికి అన్నం అందుతుంది. అలాంటి వ్యవసాయ రంగంలో సేవలందిస్తూ గుర్తింపు పొందడం గాదె నర్సిరెడ్డికి గర్వకారణంగా నిలిచింది. ఆయనకు లభించిన ఈ పురస్కారం మొరంపల్లి బంజర గ్రామానికే కాకుండా బూర్గంపహాడ్ మండలానికి కూడా ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. రైతుల కృషిని మరువలేనిది ఆదర్శ రైతు అవార్డు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేసిన బూర్గంపాడు మండల ప్రజలు మరియు రైతులు.

# స్టేషన్ కు వచ్చిన బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి..



**నూతనకల్, అక్టోబర్ 23 ( తొలివార్త ):**పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ అన్నారు. శుక్రవారం మండల పోలీస్ స్టేషన్ ని వార్షిక తనిఖీలో భాగంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు పోలీస్ స్టేషన్ పరిసరాలను,పోలీస్ సామాగ్రిని,వివిధ రికార్డులను పరిశీలించి చూశారు. అనంతరం మాట్లాడుతూ పెండింగ్ కేసులు లేకుండా చూసుకోవాలని, స్టేషన్ కి వచ్చిన బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని, సామాన్యులకు న్యాయం జరిగేలా చూడాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ రావు, ఎస్సై రావుల నాగరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ నూతన రేషన్ కార్డుల పంపిణీ



**తుర్కపల్లి, అక్టోబర్ 23 ( తొలివార్త ):** తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో స్మార్ట్ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ స్మార్ట్ కార్డులను అందజేసినట్టు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రజలకు చేరవేయడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు, కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జిట్ట బాలకిషన్, వార్డు సభ్యులు నల్లరాజు, గుంటి రాజు, నాయకులు దేవరుప్పల ఐలయ్య, ఎరుకల వెంకటేష్ గౌడ్, దేవరుప్పల మల్లేష్, కొండల్ రెడ్డి, రేషన్ డీలర్, పంచాయతీ కార్యదర్శి సాయి, జిపిఓ జహంగీర్, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం




**తుర్కపల్లి అక్టోబర్ 23 ( తొలివార్త ):**తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో శుక్రవారం టీబీ ముక్త్ అభియాన్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కర్రే మాధవి కరుణాకర్ గౌడ్ ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంకటాపురం గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ ప్రచారం ,ఎన్సిడి స్క్రీనింగ్ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. మధుమేహం ,రక్తపోటు తదితర వ్యాధులకు స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించారు .ఈ ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ కృష్ణవంశీ, పిహెచ్సి డాక్టర్ రుచిరారెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ క్షయ వ్యాధి ప్రారంభ దశలోనే గుర్తించడం సకాలంలో పరీక్షలు నిర్వహించడం తగిన చికిత్స అందించడం ద్వారా టిబి రహిత భారతదేశం లక్ష్యాన్ని సాధించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది, డాక్టర్ సూర్యప్రకాష్, శాంతి, నటేష్, ఆశాలు ,ఎయిమ్స్ టీం పాల్గొన్నారు

# పలు కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు.



**కొణిజర్ల అక్టోబర్ 23 ( తొలివార్త ):** మంగాపురం గ్రామానికి చెందిన దొడ్డపనేని లక్ష్మీబాయి అనారోగ్యంతో మృతి చెందటంతో వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు. అనంతరం సిద్ధిక్ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గొలమందల ఆదిత్య మరదలు గల మందల నాగమణి హాట్ స్ట్రోక్ తో మృతి చెందటం తో ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోట్ల శ్రీనివాసరావు సాల బంజారా సర్పంచ్ పోగుల శ్రీను సిద్ధిక్ నగర్ సర్పంచ్ గొల్లమందల ఆదిత్య జెపి దొడ్డపనేని వీరభద్రం దొడ్డపనేని రామారావు సామినేని నాగేశ్వరరావు భాగం వెంకటేశ్వర్లు సిద్ధిక్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ వార్డు సభ్యులు సయ్యద్ వీరితోపాటు పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి..

## ఎర్ర పహాడ్ సర్పంచ్ లింగరాజు యాదవ్



**నూతనకల్, అక్టోబర్ 23 ( తొలివార్త ):**పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్ రెడ్డికి పట్టబద్రులు మద్దతు తెలపాలని ఎర్రబహాడ్ సర్పంచ్ గాడుదుల లింగరాజు యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యావంతుడైన రాకేష్ రెడ్డి ని గెలిపించినట్లయితే నిరుద్యోగుల పట్ల పోరాటం చేసి వారి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వాలపై పోరాడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరుగు అంజయ్య నాగరాజు అనిల్ మోజేష్ లింగన్న లక్ష్మణ్ వెంకన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి ఎమ్మెల్యే కార్యాలయం

## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ కి వినతి పత్రం అందజేత.



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 23 ( తొలివార్త ):ప్రతి నిధి.** ఎస్సార్ నాయక్ నగర్ లో ఆగిపోయిన ఇండోర్ స్టేడియం తెరిపించాలని సీనియర్ బిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ మరియు మాజీ ప్రెసిడెంట్ ఆలూరు వెంకట శేషాచారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేయడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి తెరిపించేటట్టు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తమరితో విషయము తెలియజేయునది ఏమనగా గత కొన్ని నెలలుగా ఎస్సార్ నాయక్ నగర్ లో ఇండోర్ స్టేడియం చాలా రోజులు క్రితం మూత వేశారు. కావున ఇండోర్ స్టేడియం వెంటనే తెరిపించే టట్టు చర్యలు తీసుకోవాలని ఏ పరిస్థితులైన తెరిపించాలని గుబ్బల లక్ష్మీనారాయణ ఆలూరు వెంకట శేష చారి విజ్ఞప్తి చేశారు.స్టేడియం ఆగిపోవడం వల్ల ఆ ప్రాంతంలో అసాంఘిక శక్తులు గంజాయి బ్యాచ్ అక్కడ చేరుకుని ఆ వాతావరణాన్ని చెడగొట్టేటట్టు ఉన్నాయని తమరు చేతుల మీదుగా ప్రారంభమైన ఈ స్టేడియం తొందరగా ప్రారంభమయ్యేటట్టు కృషి చేయాలని కోరుచున్నాము. ఎస్సార్ నాయక్ నగర్ అపురూప కాలనీ జనప్రియ అపార్ట్మెంట్స్ మోడీ బి

# తెలంగాణ సాయుధ పోరాటప్రజా కవి సుద్దాల హనుమంతు పెన్నులు గన్నుగా మార్చి ఉద్యమముకు ఊపిరి పోసిన వీరుడు రాష్ట్రీయ ఓబిసి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్.



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 23 ( తొలివార్త ): ప్రతి నిధి.** సుద్దాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుద్దాల జానకమ్మ హనుమంతు జాతీయ పురస్కార అవార్డు 26 అక్టోబర్ 20 26 రవీంద్రభారతిలో సాయంత్రం 6 గంటలకు జరుగుతున్న సందర్భంగా జాతీయ పురస్కార అవార్డు సందర్భంగా వామపక్ష ఉద్యమ నేత ప్రజా నాయకుడు రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ కు సన్మానం సందర్భంగా రోడా మేస్త్రి నగర్ డివిజన్ జగదీర్ గుట్ట మద్దుమ్ నగర్ నగర్ కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ కార్యాలయంలో మాట్లాడుతూ నాడు నైజాం నిరంకుషత్వ పాలనకు వ్యతిరేకంగా సుద్దాల కేంద్రంగా దొరల భూస్వాములకు వ్యతిరేకంగా సుద్దాల హనుమంతు జానకమ్మ తన కలము గలముతో ప్రజా చైతన్యం నింపి తన సహచరులు గుర్రం యాదగిరి రెడ్డి గూడ పుల్లయ్య గౌడ్ కాశ రామస్వామి బత్తిని లక్ష్మీనరసు రామస్వామి భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి ప్రజలకు భూమి పంచి సుద్దాల గ్రామానికి సర్పంచిగా బాధ్యతలు నిర్వహించిన ప్రజాకవి సుద్దాల జానకమ్మ హనుమంతు జాతీయ అవార్డులో నాకు అవకాశం కల్పించిన సుద్దాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సినీ గేయ రచయిత రాష్ట్రపతి అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ సుద్దాల జానకమ్మ హనుమంతు జాతీయ పురస్కారాల 20 26 అవార్డులో సన్మానానికి అవకాశం కల్పించిన ఫౌండేషన్ చైర్మన్ అశోక్ తేజ కమిటీ సభ్యులకు సభ్యులకు ధన్యవాదాలు గూడ్ ఐలయ్య గౌడ్ తెలియజేశారు ఈ కార్యక్రమం విజయవంతానికి అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొని ఆశీర్వదించాలని కోరారు.

RNI : TGTEL/25/A0357

# రూ. 3000 కోట్లతో భారీ పారిశ్రామిక పార్కులు

**ఇందుకోసం మాస్టర్ ప్లాన్ వేస్తున్న ప్రభుత్వం**



ఈ పార్కును 2 వేల ఎకరాల్లో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. పార్కులో ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఏపీఐఐసీ రూ.1,500 కోట్లు ఖర్చు చేయనుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకాకుళం జిల్లాలోని మూలపేట పోర్టు పరిసర ప్రాంతాలను ఒక ప్రతిష్ఠాత్మక పారిశ్రామిక హబ్‌గా మార్చేందుకు మాస్టర్‌ప్లాన్‌ను సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా 2,000 ఎకరాల విస్తీర్ణంలో భారీ కెమికల్ పార్క్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ పర్యావరణ తీరప్రాంత నియంత్రణ మండల అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసింది.పార్కును ఏర్పాటు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (ఏపీఐఐసీ) మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని నిర్ణయించింది. ఈ ప్రక్రియ కోసం అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థను ఎంపిక చేసేందుకు ఈ నెలలోనే టెండర్లు ఆహ్వానించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పార్కును 2,000 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది.ఈ పార్కుకు అవసరమైన ప్రధాన మౌలిక సదుపాయాల, కల్పన కోసం ఏపీఐఐసీ సుమారు రూ.1,500 కోట్లు ఖర్చు చేయాలని ప్రణాళిక సిద్ధం చేసింది. ఇందులో భాగంగా, కేంద్ర ప్రభుత్వానికి చెందిన 'భవ్య రసాయన' పథకం కింద రూ.1,000 కోట్లు గ్రాంట్‌గా లభించనున్నాయి. ములపేట ఓడరేవుతో అనుసంధానంగా ఈ పార్కును అభివృద్ధి చేస్తున్నారు. మరోవైపు, నక్కపల్లిలో రూ.1,876.66 కోట్ల పెట్టుబడితో భారీ బల్క్ డ్రగ్ పార్కును కూడా ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. మొత్తం రూ.3,376 కోట్ల పెట్టుబడితో చేపడుతున్న ఈ రెండు పారిశ్రామిక పార్కుల ద్వారా, సుమారు రూ.60,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.కోరమాండల్‌కు 450 ఎకరాలు : ఈ రసాయన పార్కులో 'యాంకర్ యూనిట్' (ప్రధాన యూనిట్)గా వ్యవహరించే కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ప్రభుత్వం ఇప్పటికే 450 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ సంస్థ రూ.2,250 కోట్ల పెట్టుబడితో ఫాస్ఫోరిక్ యాసిడ్, ఎరువులు, ఇతర రసాయనాల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. మరికొన్ని కంపెనీలు కూడా పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నాయి. ములపేట ఓడరేవులో వాణిజ్య కార్యకలాపాలు 2026 డిసెంబర్ నాటికి ప్రారంభం కానున్నాయి. ఓడరేవు అనుసంధానం వల్ల రసాయన, ఫార్మాస్యూటికల్ పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాల దిగుమతి, అలాగే తయారైన ఉత్పత్తుల ఎగుమతి సులభతరం కానుంది.అనకాపల్లి జిల్లా, నక్కపల్లిలో 2,001 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న బల్క్ డ్రగ్ పార్క్ కోసం ప్రధాన మౌలిక సదుపాయాల మొదటి దశను పూర్తి చేసి, 2027 జూన్ నాటికి దానిని కార్యాచరణలోకి తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) లక్ష్యంగా పెట్టుకుంది. మౌలిక సదుపాయాల కోసం మొత్తం రూ.1,876.66 కోట్లు ఖర్చు చేయనుండగా, కేంద్ర ఔషధాల శాఖ రూ.1,000 కోట్ల గ్రాంటును అందిస్తుండగా, మిగిలిన మొత్తాన్ని ఏపీఐఐసీ భరిస్తుంది. రూ.546.77 కోట్ల వ్యయంతో "ప్లగ్-అండ్-ప్లే" మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసే మొదటి దశ కాంట్రాక్టును ఇప్పటికే కేటాయించారు. ఈ దశలో యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ (ఏపీఐలు), ఫెర్మెంటేషన్ కోసం ప్రత్యేక జోన్లను ఏర్పాటు చేస్తారు .ఈ సదుపాయంలో ఆర్‌డడి ల్యాబ్‌లు, ఇంక్యుబేషన్ హబ్, వ్యర్థాల శుద్ధి యూనిట్ (రోజుకు 3 టన్నుల సామర్థ్యంతో), గిడ్డంగులు, ట్రక్కుల కోసం ప్రత్యేక లాజిస్టిక్స్ టెర్మినల్స్ ఉంటాయి. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఫార్మాస్యూటికల్ రంగంలోకి రూ.11,542 కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించడం ప్రభుత్వ లక్ష్యం. 2033 నాటికి ఈ ప్రాజెక్ట్ సుమారు 27,360 మందికి ప్రత్యక్ష ఉపాధిని కల్పిస్తుందని అంచనా.

## నకిలీ బంతులు, లెక్కల్లో లేని టికెట్లు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌పై సీఐడీ ఛార్జిషీట్

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు రూ. 92.08 కోట్ల నష్టం వాటిల్లినట్లు సీఐడీ ప్రాథమిక అభియోగపత్రంలో వెల్లడించింది. నకిలీ బంతులు, టెండర్లలో అక్రమాలు వంటి అవకతవకలను గుర్తించింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆర్థిక అక్రమాలపై దర్యాప్తు పూర్తి చేసిన సీఐడీ, కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. 80 పేజీల ప్రాథమిక అభియోగపత్రంలో హెచ్‌ఏసీ మాజీ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు సహా అప్పటి అపెక్స్ కౌన్సిల్ వ్యవహారాలపై కీలక అంశాలను ప్రస్తావించింది. ఫోర్జరీ పత్రాలతో అధ్యక్ష పదవి దక్కించుకోవడం నుంచి టెండర్లలో అక్రమాలు వరకు పలు అంశాలను పొందుపరిచింది. హెచ్‌సీఏకు ఏకంగా రూ.92.8 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు సీఐడీ పేర్కొంది.

**ఫోర్జరీ చేసి అధ్యక్షుడిగా ఎన్నిక**

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు గురువారెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో హెచ్‌సీఏ అక్రమాలపై సీఐడీ దర్యాప్తు ప్రారంభించింది. గౌలిపురా క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు, మాజీ మంత్రి కృష్ణయాదవ్ సంతకాలను ఫోర్జరీ చేసి శ్రీచక్ర క్రికెట్ క్లబ్ ద్వారా జగన్మోహన్‌రావు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారన్న ఆరోపణలపై విచారణ చేపట్టింది. కవిత, రాజేందర్ యాదవ్ సహకారంతో నకిలీ పత్రాల ద్వారా జగన్‌మోహన్‌రావు ఈ అక్రమాలకు పాల్పడినట్లు సీఐడీ నిర్ధారించింది.2023 అక్టోబర్ నుంచి 2025 జూన్ వరకు జగన్మోహన్‌రావు అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అప్పటి కార్యదర్శి దేవరాజ్ రాంచందర్, కోశాధికారి సీ.జగన్నాథ్ శ్రీనివాసరావు, సీఈవో సునీల్‌కాంటేతో కూడిన అపెక్స్ కౌన్సిల్ నిర్ణయాలు, పర్యవేక్షణలోపం కారణంగా రూ.92.08 కోట్ల నష్టం వాటిల్లినట్లు సీఐడీ పేర్కొంది. గౌలిపురా క్రికెట్ క్లబ్‌ను శ్రీచక్ర క్రికెట్ క్లబ్‌గా పేరు మార్చడం చెల్లుబాటు కాదని, హెచ్‌సీఏకు అంబుడ్స్‌మన్‌గా వ్యవహరించిన జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి నిర్ధారించింది. దీనివల్ల జగన్‌మోహన్‌రావు హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఎన్నిక కావడమే అసంబద్ధమని సీఐడీ తేల్చింది.

**రూ.39.11 కోట్లు ఖర్చు**

హెచ్‌సీఏ ఆర్థిక లావాదేవీలపై హైకోర్టు ఆంక్షలు విధించినప్పటికీ 2025 ఏప్రిల్ 22 నుంచి జులై 2 వరకు రూ.39.11 కోట్లు ఖర్చు చేసినట్లు సీఐడీ ఛార్జిషీట్‌లో పేర్కొంది. భారత్-ఇంగ్లాండ్ టెస్టు మ్యాచ్ సందర్భంగా సరైన కారణాలు చూపకుండా సుమారు రూ.18.50 కోట్లు ఉపసంహరించినట్లు తెలిపింది. ఆటగాళ్ల రవాణా కోసం అశోక ట్రావెల్స్‌కు రూ.19.94 లక్షల చెల్లింపుల రికార్డులు సరిగా లేవని, రూ.8.86 కోట్లు ఖర్చయ్యే పనులను టెండర్లు లేకుండానే అప్పగించినట్లు గుర్తించింది. భారత్-ఇంగ్లాండ్ టెస్టు మ్యాచ్ టికెట్ల విక్రయంలోనూ భారీ అవకతవకలకు పాల్పడినట్లు సీఐడీ పేర్కొంది.

**48 వేల టికెట్ల తేడా**

1.90 లక్షల టికెట్ల ముద్రణకు రూ.14.25 లక్షలు చెల్లించారు. ఈ వ్యవహారంలో 48 వేల టికెట్లలో తేడాను గుర్తించారు. మొత్తంగా రూ.14 కోట్లను లెక్కల్లో చూపలేదు. క్రికెటర్ల రవాణాకు వాహనాల కోసం అశోకా ట్రావెల్స్‌కు చెల్లించామంటున్న రూ.19 లక్షల సరైన రికార్డుల్లేవు. తమకు ఇంకా రూ.9 లక్షలు రావాలంటూ అశోకా ట్రావెల్స్ నిర్వాహకులు హైకోర్టుకు వెళ్లారు.

**హరియాణా టూ హైదరాబాద్**

169 వైట్ టర్ఫ్ కూకా బుర్రా బంతుల కొనుగోలుకు రూ.19.46 లక్షలు చెల్లించినట్లు రికార్డుల్లో ఉండగా, హరియాణా నుంచి 1,576 కిలోమీటర్ల దూరంలో ఉన్న హైదరాబాద్‌కు ఒకే రోజులో సరకు చేరినట్లు చూపించడంపై అనుమానాలు వ్యక్తం చేసింది. స్టాక్ రికార్డుల నిర్వహణలో లోపాలతో రూ.94 లక్షలు నష్టం వాటిల్లే అవకాశం ఉందని పేర్కొంది. ఐపీఎల్ 18వ సీజన్‌లో ఎస్‌ఆర్‌హెచ్ నుంచి అదనంగా 30 ఓనర్స్ లాంజ్ టికెట్లు, మరో 2,500 టికెట్లు డిమాండ్ చేసినట్లు పేర్కొంది. డిమాండ్లు నెరవేరకపోవడంతో 2025 మార్చి 27న ఎస్‌ఆర్‌హెచ్-లక్నో మ్యాచ్ సమయంలో ఉప్పల్ స్టేడియంలోని ఎఫ్-3 కార్పొరేట్ బాక్స్‌కు తాళం వేసినట్లు తెలిపింది.

**జట్టులో ఎంపిక కోసం రూ.10 లక్షలు డిమాండ్**

వెరిఫికేషన్ పేరిట ఆటగాళ్లు, వారి తల్లిదండ్రుల ఆధార్ ఓటీపీలను అడగడంతోపాటు 37 మంది రిజిస్టర్డ్ క్రీడాకారుల డేటాను వాట్సాప్‌లో సర్క్యులేట్ చేసినట్లు ఆరోపించింది. అండర్-16 రాష్ట్ర జట్టులో ఎంపిక కోసం ఓ క్రీడాకారుడి తండ్రిని రూ.10 లక్షలు డిమాండ్ చేసినట్లు వచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదైంది. మొత్తం 63 మంది సాక్షుల వాంగ్మూలాలు, ఫోరెన్సిక్ ఆడిట్ ఆధారంగా 80 పేజీల ఛార్జిషీట్ దాఖలు చేసిన సీఐడీ హెచ్‌సీఏకు రూ.92.8 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అభియోగపత్రంలో వెల్లడించింది.

# రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లు..!

**కుమ్మక్కై బయటి వ్యాపారులను రానివ్వని రైస్ మిల్లర్లు**

**క్వింటాలుకు రూ.3700 నుండి 3300 కు ధర దింపేశారని ఆవేదన**

**అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న రైతులు**

**మీడియా ముందు వాపోయిన రైతులు**



**నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 23 ( తొలివార్త ):**కోటగిరి మండలంలోని బాయిల్డ్ రైస్ మిల్లర్లు కుమ్మక్కై బయటి వ్యాపారులను రానివ్వకుండా వడ్ల ధరలను తగ్గించి రైతులను మోసం చేస్తున్నారని కోటగిరి రైతులు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు. కోటగిరి మండల కేంద్రంలో కొందరు రైతులు మీడియాతో మాట్లాడుతూ... రెండు రోజుల క్రితం సన్న వడ్లకు క్వింటాలకు రూ.3700 నుండి రూ.3800 ఉన్న ధరను ప్రస్తుతం రూ.3300 నుండి రూ.3400కు స్థానిక రైస్ మిల్లర్లు కుమ్మక్కై తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం వడ్లు కొంటామని రైస్ మిల్లర్లు చెప్పడంతో వరి కోశానని కోసిన తర్వాత రేట్లు తగ్గిపోయాయని చెబుతున్నారని సాధక్ అనే రైతు చెప్పారు. ఈసారి ధరలు ఆశించిన స్థాయిలో ఉండడంతో రైతులకు మంచి లాభాలు వస్తాయని అనుకుంటే ఇంతలో రైస్ మిల్లర్లు కుమ్మక్కై రైతులను దగా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం వడ్లకు రేటు పెరగడంతో గత సీజన్లో రూ.2200 రైస్ మిల్లర్లు కొన్న వడ్లకు ప్రస్తుతం బియ్యం తీసి రూ.8వేలకు క్వింటాలు బియ్యం అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. కొత్త వడ్లు రైస్ మిల్లులకు చేరకముందే బియ్యం ధరలు ఎలా పెంచుతారని రైతులు ప్రశ్నించారు. రైతులకు ధర రూ.300 ఎక్కువ వస్తే ఓర్చుకోని రైస్ మిల్లర్లు గతసారి తక్కువ ధరకు కొన్న వడ్లకు బియ్యం తీసి రూ.8 వేల నుండి రూ.10 వేల రూపాయలకు క్వింటాలు బియ్యం ఎలా అమ్ముతారని దీని ద్వారా రైస్ మిల్లర్లకు కోట్ల రూపాయల లాభం వస్తుంది అని చెప్పారు. అలాంటి రైస్ మిల్లర్లు రైతులకు మాత్రం ధర ఎక్కువ వస్తే తగ్గించేందుకు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్లపై అధికారులు, జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు సాధక్, మామిడి సాయిలు, మామిడి శ్రీనివాస్, చిత్తరి శ్రీనివాస్, ఆకుల ప్రవీణ్,కర్నె పోశెట్టి,తోట సాయిలు,పత్తి శంకర్,పత్తి దత్తు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మున్సిపల్ ఎన్నికలు ఆ 72 స్థానాల్లో నామినేషన్ల గడువు పెంపు వార్డుల వివరాలివే



మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్లు వేయలేకపోయిన అభ్యర్థులకు ఎస్‌ఈసీ మరో అవకాశం కల్పించింది. కేవలం 4 పట్టణ స్థానిక సంస్థల పరిధిలోని 72 స్థానాలకు నామినేషన్ల గడువును పొడిగించింది. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల పోరులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల దాఖలు గడువును రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్‌ఈసీ) పొడిగించింది. అయితే, 19 చోట్ల గడువు పెంచాలని వైఎస్సార్సీపీ కోరగా ఎన్నికల సంఘం కేవలం 4 పట్టణ స్థానిక సంస్థల్లో మాత్రమే ఈ వెసులుబాటు కల్పించింది. ఆయా కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో ఉన్న మొత్తం 72 వార్డులు/డివిజన్లలో నామినేషన్ల స్వీకరణకు అవకాశం ఇస్తూ సవరించిన షెడ్యూల్‌ను అధికారికంగా విడుదల చేసింది.పోటీకి సిద్ధపడిన అభ్యర్థులను బెదిరించడం, దాడులకు పాల్పడటం, నామినేషన్ పత్రాలు చించివేయడం వంటి అవాంఛనీయ ఘటనలు గత కొద్దిరోజులుగా చోటుచేసుకున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో కొందరు అభ్యర్థులు తమ నామినేషన్ వేయలేకపోయినట్లు ఎస్‌ఈసీ గుర్తించింది. ఆయా బాధిత అభ్యర్థులకు పోటీచేసే అవకాశాన్ని కల్పించే ఉద్దేశంతోనే నామినేషన్ల గడువును పొడిగిస్తున్నట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.కొత్త నామినేషన్ల షెడ్యూల్ ఇదే : తాజా నిర్ణయం ప్రకారం కడప, తిరుపతి కార్పొరేషన్లతో పాటు మైదుకూరు, రాజంపేట మున్సిపాలిటీల్లో గడువు పెంపు వర్తిస్తుంది. ఈ స్థానాల్లో ఇవాళ, రేపు రెండు రోజుల పాటు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అధికారులు కొత్త నామినేషన్లు స్వీకరిస్తారు. అనంతరం 25వ తేదీ ఉదయం 8 గంటల నుంచి కొత్తగా దాఖలైన నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియ మొదలవుతుంది. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అభ్యర్థులకు గడువు ఇచ్చారు.

**గడువు పెంచిన డివిజన్లు, వార్డుల వివరాలు :**

కడప కార్పొరేషన్ (11 డివిజన్లు): నగరపాలక సంస్థలోని 6, 11, 13, 15, 16, 17, 24, 31, 34, 52, 55వ డివిజన్లలో అభ్యర్థులు కొత్తగా నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చు.తిరుపతి కార్పొరేషన్ (18 డివిజన్లు): నగరంలోని 1, 2, 3, 4, 5, 6, 9, 11, 12, 13, 14, 19, 55, 56, 57, 59, 65, 66వ డివిజన్లకు కొత్తగా నామినేషన్లు స్వీకరిస్తారు.మైదుకూరు మున్సిపాలిటీ (32 వార్డులు): కడప జిల్లాలోని మైదుకూరు పురపాలక సంఘం పరిధిలో ఉన్న మొత్తం 32 వార్డులకూ నామినేషన్ల గడువు పొడిగింపు వర్తిస్తుంది.రాజంపేట మున్సిపాలిటీ (11 వార్డులు): పట్టణంలోని 6, 12, 13, 14, 17, 19, 23, 24, 25, 26, 27వ వార్డులకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడానికి అవకాశం కల్పించారు.

## ఏపీ నామినేషన్లలో హింస.. 13 జిల్లాల్లో 31 ఘటనలు



ఆంధ్రప్రదేశ్‌లో మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (ఎంపీటీసీ, జడ్పీటీసీ) ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ హింసాత్మక ఘటనల నడుమ కొనసాగుతోంది. గురువారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల్లో 31 ఎన్నికల సంబంధిత హింసాత్మక ఘటనలు నమోదయ్యాయి. అభ్యర్థులపై దాడులు, నామినేషన్ పత్రాలను చించివేయడం, పరస్పర ఘర్షణలతో పలు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.డీజీపీ కార్యాలయం వెల్లడించిన గణాంకాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా 22 చోట్ల ఘర్షణలు, దాడులు జరగగా, మరో 9 ఘటనల్లో నామినేషన్ పత్రాలను లాక్కోవడం లేదా చించివేయడం వంటి చర్యలు చోటుచేసుకున్నాయి. మొత్తం 16 నామినేషన్ సెట్లు ధ్వంసమైనట్లు పోలీసులు నిర్ధారించారు. జిల్లా వారీగా చూస్తే, అనంతపురం జిల్లాలో అత్యధికంగా 8 ఘటనలు నమోదు కాగా, అన్నమయ్య, కడప, ప్రకాశం, తిరుపతి జిల్లాల్లో మూడేసి చొప్పున ఘటనలు వెలుగుచూశాయి. దాడులకు గురైన వారిలో టీడీపీ, వైఎస్సార్‌సీపీ, సీపీఎం అభ్యర్థులతో పాటు ఒక స్వతంత్ర అభ్యర్థి కూడా ఉన్నారు.ఈ హింసాత్మక ఘటనల్లో నిందితులు రెండు కార్లు, రెండు మోటార్ సైకిళ్లను దగ్ధం చేశారు. ఒక అభ్యర్థి నివాసాన్ని ఎర్త్‌మూవర్‌తో కూల్చివేయగా, మరికొన్ని చోట్ల గాల్లోకి కాల్పులు జరిపినట్లు సమాచారం. రాళ్లు, కర్రలతో జరిగిన దాడుల్లో ఇద్దరు అభ్యర్థులతో సహా పలువురు గాయపడ్డారు. అభ్యర్థులకు రక్షణగా ఉన్న పోలీసు వాహనంపై సైతం దాడి జరగగా, ఈ ఘటనలో ఒక కానిస్టేబుల్ తలకు తీవ్ర గాయాలయ్యాయి.ఈ పరిణామాలపై డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా తీవ్రంగా స్పందించారు. నామినేషన్ పత్రాలను ధ్వంసం చేయడం పౌరుల ప్రాథమిక ఎన్నికల హక్కుపై జరిగిన దాడి అని ఆయన అభివర్ణించారు. అల్లర్లకు పాల్పడిన వారు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా సరే, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. "ఎన్నికలు అనేవి ప్రజాస్వామ్య ప్రక్రియే తప్ప, అరాచకానికి లైసెన్స్ కాదు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ హింసాకాండకు సంబంధించి ఇప్పటికే 16 కేసులు నమోదు చేసి, నలుగురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సీసీటీవీ ఫుటేజ్, వీడియోల ఆధారంగా నిందితులను గుర్తించి, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

## అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**నూతనకల్.. అక్టోబర్ 23 ( తొలివార్త ):** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పేర్కొన్నారు. మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన మున్న గంగమల్లు భయ్యా గంగయ్య కు చెందిన ఎద్దులు గత సంవత్సరం విద్యుత్ షాక్ గురై మృతి చెందాయి. విద్యుత్ శాఖ నుండి ఇద్దరు రైతులకు రూ.40 చొప్పున మంజూరైన నష్టపరిహారం చెక్కులను శుక్రవారం తిరుమలగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి పాల్వాయి నాగరాజు ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్ మర్రు ప్రసాదరావు తదితరున్నారు.

## కుష్టు వ్యాధి గుర్తింపునకు ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**డాక్టర్ కీసర ఆశ్రిత రెడ్డి**



**నూతనకల్, అక్టోబర్ 23 ( తొలివార్త ):**మండల కేంద్రంలో జరుగుతున్న ఇంటింటి కుష్టు వ్యాధి గుర్తింపు సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని మండల వైద్యాధికారి డాక్టర్ కీసర ఆశ్రితారెడ్డి అన్నారు శుక్రవారం కుష్టు వ్యాధి సర్వేను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ఈ సర్వే వచ్చేనెల 4వ తారీఖు వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రతిరోజు సర్వే చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్ నాయక్,డిపి ఎంఓ సీతారాంరెడ్డి,ఎంపిహెచ్ ఎ నగేష్, ఏఎన్ఎం పుష్ప, ఆశా కార్యకర్త రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మిని కలిసిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ సభ్యులు

**దసరా శుభాకాంక్షలు తెలిపిన సభ్యులు**



**చౌటుప్పల్, అక్టోబర్ 23 ( తొలివార్త ):**మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి ని శుక్రవారం వారి స్వగృహంలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.దసరా పండుగ సందర్భంగా ఆమెకు దేవాలయ కమిటీ తరపున దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆమెకు పండ్లు,స్వీట్ బాక్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి-సంధ్య దంపతులు,ధర్మకర్తలు వర్కాల రవి దంపతులు,ఆవుల యేసు-పుణ్యవతి దంపతులు పాల్గొన్నారు.

## నీటి లభ్యతకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలి

**వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను ప్రోత్సహించాలి: ఏడీఏ సరిత**



**గుర్రంపోడు అక్టోబర్ 23 ( తొలివార్త ):**ఖేత్ బచావో అభియాన్‌లో భాగంగా శుక్రవారం పాల్వాయి గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ సరిత మాట్లాడుతూ, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చేయాలని సూచించారు. నీటి వసతి తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరికి బదులుగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి మాధవరెడ్డి మాట్లాడుతూ, నేల పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువులు వాడి భూసారాన్ని కాపాడాలని తెలిపారు. ఏఈఓ భగీరథ మాట్లాడుతూ, పంట అవశేషాలను కాల్చకుండా నేలలో కలపాలని, వర్షపు నీటిని సంరక్షిస్తూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్యనారాయణ, ఉప సర్పంచ్ ప్రసాద్, ప్రజాప్రతినిధులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**తెలియని లింకులు ఓపెన్ చేయొద్దు**

**సిఐ జి.మన్మథ కుమార్**







**చౌటుప్పల్ అక్టోబర్ 23 ( తొలివార్త ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం చౌటుప్పల్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ సిఐ జి.మన్మథ కుమార్ విచ్చేసి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సైబర్ నేరాలలో ముఖ్యమైనవి ఫిషింగ్,ఆన్లైన్ మోసాలు, సోషల్ మీడియా మోసాలు, డిజిటల్ మోసాలు,లోన్ యాప్ మోసాలు అదేవిధంగా గుర్తింపు మోసాలు జరుగుతున్నాయని తెలిపారు.కావున తెలియని నెంబర్ల నుంచి ఫోన్లు వచ్చినా,వీడియో కాల్స్ వచ్చినా,ఆన్లైన్ లింకులు వచ్చినా వాటిని ఓపెన్ చేయకుండా ఉండాలని సూచించారు.మీకు ఇలాంటి మోసాలు తటస్థించినట్లయితే వెంటనే 1930 కు ఫోన్ చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ సైబర్ నేరాల విభాగం పరిధిలోని పలు ఉదాహరణలతో నేరాలు జరుగుతున్న తీరును వివరించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు భీమిడి మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు.ప్రధాన కార్యదర్శి కానుగుల వెంకటయ్య స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ సభ్యులు బాతరాజు ఆగయ్య,కోశాధికారి బడుగు శ్రీరాములు,నారగోని కృష్ణయ్య గౌడ్,బిక్కు నాయక్,చొల్లేటి రాజయ్య,సీనియర్ సిటిజన్ ప్రధాన కార్యదర్శి గోశిక లక్ష్మయ్య,బొల్లారం లక్ష్మీనారాయణ,బొమ్మిడి సత్తిరెడ్డి,సిలివేరు కృష్ణ,కోణం వినోద,గోశిక మురళి అదేవిధంగా ప్రాంత సీనియర్ సిటిజన్స్,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిశ్రమలో పనిచేస్తుండగా మహిళ మృతి

**అనుమానాస్పద మృతిగా కేసు నమోదు**



**చౌటుప్పల్, అక్టోబర్ 23 ( తొలివార్త ):** చౌటుప్పల్ మండలం దేవలమ్మనాగారం గ్రామానికి చెందిన ఓ మహిళ కంపెనీలో పనిచేస్తుండగా అకస్మాత్తుగా స్పృహ తప్పి మృతి చెందిన ఘటన చౌటుప్పల్ మండలంలో చోటుచేసుకుంది. ఫిర్యాదుదారుడు ఏచూరి కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం,అతని భార్య ఏచూరి స్వప్న(40) తూప్రాన్ పేట గ్రామ శివారులోని భాస్కర్ ఆగ్రో కెమికల్స్ కంపెనీలో కార్మికురాలిగా పనిచేస్తోంది.యథావిధిగా తేదీ 23-10-2026 నాడు కంపెనీలో పనికి వెళ్లింది.అదే రోజు ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో సదరు కంపెనీకి చెందిన శ్రీను అనే వ్యక్తి ఫోన్ చేసి ఆమె కంపెనీలో అకస్మాత్తుగా స్పృహ తప్పి కింద పడిపోయినట్లు తెలిపాడు.వెంటనే కుటుంబ సభ్యులు కంపెనీ వద్దకు వెళ్లి ఆమెను ప్రైవేట్ వాహనంలో అబ్దుల్లాపూర్ మెట్ లోని ఆసుపత్రికి తరలించగా,అక్కడ విధుల్లో ఉన్న డ్యూటీ డాక్టర్ పరీక్షించి అప్పటికే ఆమె మరణించినట్లు తెలిపారు.తన భార్య మరణానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భర్త ఏచూరి కృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని సీఐ మన్మథ కుమార్ తెలిపారు.

# రోజూ రాత్రి పూట నిద్రకు ముందు గ్లాస్ పసుపు పాలను తాగండి.. చెప్పలేనన్ని లాభాలు కలుగుతాయి..!



పసుపును మనం నిత్యం వంటల్లో వేస్తూనే ఉంటాం. దీన్ని ఎంతో కాలంగా మనం వంటి ఇంటి పదార్థంగానే కాక ఔషధంగా కూడా ఉపయోగిస్తున్నాం. గాయాలు అయినప్పుడు ఎక్కువగా పసుపు రాస్తుంటారు. పసుపును మనం నిత్యం వంటల్లో వేస్తూనే ఉంటాం. దీన్ని ఎంతో కాలంగా మనం వంటి ఇంటి పదార్థంగానే కాక ఔషధంగా కూడా ఉపయోగిస్తున్నాం. గాయాలు అయినప్పుడు ఎక్కువగా పసుపు రాస్తుంటారు. దీంతో యాంటీ సెప్టిక్‌లా పనిచేస్తుంది. గాయం త్వరగా మానడమే కాకుండా, ఇన్‌ఫెక్షన్ అవకుండా అడ్డుకుంటుంది. ఇదే కాకుండా పసుపుతో ఇంకా ఎన్నో లాభాలు కలుగుతాయి. అలాగే పాలను కూడా చాలా మంది రోజూ తాగుతూనే ఉంటారు. అయితే రాత్రి పూట పాలలో పసుపును కలిపి తాగితే ఎన్నో లాభాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. పసుపు కలిపిన పాలనే గోల్డెన్ మిల్క్ అని కూడా పిలుస్తారు. ఈ మిశ్రమం పలు వ్యాధులనుతగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. రాత్రి పూట ఈ పాలను తాగడం వల్ల అనేక వ్యాధులనునయం చేసుకోవడంతోపాటుపలుఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

**వాపులు, నొప్పులు..**

పసుపు పాలలో శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పాలను సేవిస్తే కణజాల స్థాయిలో వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. పసుపు పాలను తాగడం వల్ల శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు సైతం తగ్గిపోతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. పసుపులో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడతుంది. చర్మ కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు తొలగిపోతాయి. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.

**రోగ నిరోధక శక్తికి..**

పసుపు కలిపిన పాలలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీని వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి వ్యాధులు తగ్గుతాయి. ఇన్‌ఫెక్షన్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. వైరస్‌లు, బ్యాక్టీరియాలపై శరీరం పోరాటం చేస్తుంది. గొంతు నొప్పి, ఇతర శ్వాసకోశ సమస్యలను తగ్గించుకోవచ్చు. పసుపు కలిపిన పాలను తాగితే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. పైత్య రసాలు సరిగ్గా ఉత్పత్తి అవుతాయి. మనం తిన్న ఆహారంలో ఉండే కొవ్వులను శరీరం సులభంగా జీర్ణం చేస్తుంది. అజీర్తి, తగ్గుతాయి. పసుపు కలిపిన పాలను తాగుతుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అయి మానసిక ప్రశాంతత లభిస్తుంది. నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.

**మెదడు పనితీరుకు..**

పసుపులో ఉండే కర్క్యుమిన్ మెదడు పనితీరును మెరుగు పరుస్తుంది. నాడీ మండల గా ఏర్పడేలా చేస్తుంది. దీంతో మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. ఉత్తేజంగా ఉంటారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. కర్క్యుమిన్ యాంటీ డిప్రెసెంట్‌గా కూడా పనిచేస్తుంది. అందువల్ల పసుపు పాలను తాగితే మూడ్ మారుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. ఇలా పసుపు పాలు మనకు అనేక విధాలుగా మేలు చేస్తాయి. కనుక ఈ పాలను రోజూ తాగుతుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది

# నిమ్మ ఆకులను ఇలా వాడితే ఎన్నో ప్రయోజనాలు.. ఏయే వ్యాధులకు పనిచేస్తాయంటే..?

నిమ్మకాయలనువాడడం వల్ల ఎన్ని ఉపయోగాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. నిమ్మరసం అనేక ప్రయోజనాలను అందిస్తుంది. దీన్ని మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. నిమ్మరసాన్ని కొందరు నేరుగా తాగుతారు. నిమ్మకాయలను వాడడం వల్ల ఎన్ని ఉపయోగాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. నిమ్మరసం అనేక ప్రయోజనాలను అందిస్తుంది. దీన్ని మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. నిమ్మరసాన్ని కొందరు నేరుగా తాగుతారు. కొందరు గోరు వెచ్చని నీటిలో కలిపి సేవిస్తుంటారు. ఆయుర్వేద ప్రకారం నిమ్మరసం మనకు అనేక లాభాలను అందిస్తుంది. ఎంతో పురాతన కాలం నుంచే నిమ్మకాయలను ఆహారంగా, ఔషధంగా ఉపయోగిస్తున్నారు. అనేక సంప్రదాయ వైద్య విధానాల్లోనూ నిమ్మకాయలను వాడుతారు. అయితే కేవలం నిమ్మకాయలు మాత్రమే కాదు, నిమ్మ ఆకులు కూడా మనకు ఎంతగానో మేలు చేస్తాయి. ఈ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి వ్యాధులను తగ్గిస్తాయి. మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. నిమ్మ ఆకులతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.నిమ్మ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను వడకట్టి అందులో కొద్దిగా తేనె కలిపి తాగవచ్చు. ఈ మిశ్రమం అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుంది. దీన్ని ఒక కప్పు మోతాదులో రోజుకు 2 సార్లు తాగవచ్చు. మీరు రోజూ తాగే టీ, కాఫీలకు బదులుగా ఈ నిమ్మ ఆకుల టీని సేవిస్తుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. నిమ్మ ఆకుల టీలో అల్లం రసం కలిపి కూడా తాగవచ్చు. దీంతో ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయి. నిమ్మ ఆకుల టీని సేవిస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మెదడు ప్రశాంతంగా మారుతుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఈ ఆకుల టీని సేవిస్తుంటే నాడీ మండల వ్యవస్థ ప్రశాంతంగా మారుతుంది. టెన్షన్ మొత్తం తగ్గిపోయి ప్రశాంతంగా మారుతారు. అలసట, నీరసం తగ్గిపోతాయి.నిమ్మ ఆకుల టీని సేవిస్తుంటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆకలి పెరుగుతుంది. నిమ్మ ఆకుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి శరీరానికి జరిగే నష్టాన్ని నివారిస్తాయి. కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ ఆకులతో తయారు చేసిన టీని రోజుకు 2 సార్లు తాగుతుంటే సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ఆ ఆకుల్లో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో దగ్గు, జలుబు



తగ్గిపోతాయి. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.నిమ్మ ఆకులు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ వీటిని చెట్టు నుంచి తెంపిన తరువాత శుభ్రంగా కడగాలి. లేదంటే ఆకులపై ఉండే కృత్రిమ ఎరువులు, క్రిమి సంహారక మందుల తాలూకు అవశేషాలు మన శరీరంలోకి వెళ్లే ప్రమాదం ఉంది. వీలైనంత వరకు సేంద్రీయ పద్ధతిలో పె సేకరించిన ఆకులను వాడితే మంచిది. కొందరికి సిట్రస్ అలర్జీ ఉంటుంది. అలాంటి వారు నిమ్మ ఆకులను ఉపయోగించకూడదు. గర్భిణీలు, వాడే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. నిమ్మ ఆకులతో తయారు చేసిన నీళ్లను స్నానం చేసే నీటిలో పోసి ఆ నీటితో స్నానం చేస్తే శరీరం తాజాగా మారుతుంది. చెమట వాసన రాకుండా ఉంటుంది. నిమ్మ ఆకులను పేస్ట్‌లా చేసి అందులో కొద్దిగా తేనె కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసికాసేపు అయ్యాకకడిగేయాలి. ఇలాచేస్తుంటే ముఖంని గారి ంపునుసంతరించుకు ంటు ంది. నిమ్మ ఆకుల పేస్ట్‌లో పెరుగు కలిపి జుట్టుకు రాస్తుంటే జుట్టు రాలడం తగ్గిపోతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతాయి. కాంతివంతంగా కనిపిస్తాయి. ఇలా నిమ్మ ఆకులతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు

# నాలుక పగలకుండా ఉండాలంటే పైనాపిల్ పండ్లను అసలు ఎలా తినాలి..?



వీటితో కలిగే లాభాలు ఏమిటి..? పైనాపిల్ పండ్లు మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ పండ్లను నేరుగా తినలేరు. కానీ జ్యూస్ చేసుకుని మాత్రం తాగుతారు. అయితే పైనాపిల్ పండ్లను నేరుగా తింటే నాలుక పగిలినట్లు అవుతుంది. పైనాపిల్ పండ్లు మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. ఈ పండ్లను నేరుగా తినలేరు. కానీ జ్యూస్ చేసుకుని మాత్రం తాగుతారు. అయితే పైనాపిల్ పండ్లను నేరుగా తింటే నాలుక పగిలినట్లు అవుతుంది. అందుకనే ఈ పండ్లను నేరుగా తినేందుకు ఇష్టపడరు. పైనాపిల్ పండ్లలో బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్లను జీర్ణం చేస్తుంది. అందుకనే ఈ పండ్లను తింటే నాలుక పగిలినట్లు అవుతుంది. అయితే ఇలా జరగకుండా ఉండాలంటే ఈ పండ్ల ముక్కలపై కాస్త ఉప్పు చల్లి తినాలి. లేదా పైనాపిల్ ముక్కలను పెనంపై కాస్త వేయించి రోస్ట్‌లా చేసి తినాలి. దీంతో బ్రొమెలెయిన్ ప్రభావం తగ్గుతుంది. నాలుక పగలదు. ఇక పైనాపిల్ పండ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తినాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. దీంతో అనేక లాభాలు కలుగుతాయని అంటున్నారు.

**నాన్ వెజ్ సులభంగా జీర్ణం..**

పైనాపిల్ పండ్లలో ఉండే బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ మనం తిన్న ఆహారాన్ని జీర్ణం చేసేందుకు సహాయం చేస్తుంది. ముఖ్యంగా ప్రోటీన్లను త్వరగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. అందువల్ల నాన్ వెజ్ వంటి ఆహారాలను తింటే సులభంగా జీర్ణం అయ్యేందుకు గాను పైనాపిల్ ముక్కలను తినాలి. ఈ పండ్లను తింటే అజీర్తి తగ్గుతుంది. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ వంటి సమస్యలు ఏర్పడకుండా ఉంటాయి. పైనాపిల్ పండ్లను రోజుకు ఒక కప్పు మోతాదులో తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ సిలో 100 శాతం లభిస్తుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. ఇన్‌ఫెక్షన్లు, వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది.

**ఎముకల దృఢత్వానికి..**

పైనాపిల్ పండ్లలో ఉండే బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను సైతం కలిగి ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే శరీరంలో ఉండే వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. విరిగిన ఎముకలు త్వరగా అతుక్కోవాలంటే పైనాపిల్ పండ్లను రోజూ తింటుండాలి. దీంతో ఎంతో మేలు జరుగుతుంది. పైనాపిల్ పండ్లలో మాంగనీస్ అధికంగా ఉంటుంది. ఇది ఎముకల నిర్మాణానికి దోహదం చేస్తుంది. ఎముకలు దృఢంగా మారేలా చూస్తుంది. పైనాపిల్ పండ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తింటే చాలు మనకు రోజుకు కావల్సిన మాంగనీస్ లభిస్తుంది. ఇది ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండ్లలో విటమిన్ సితోపాటు ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి కణాలను రక్షిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గుతాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**శ్వాసకోశ సమస్యలకు..**

పైనాపిల్ పండ్లలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు శ్వాసకోశ సమస్యలను తగ్గిస్తాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోయి గాలి సరిగ్గా లభిస్తుంది. అయితే పైనాపిల్ పండ్లు ఆరోగ్యకరమే అయినప్పటికీ రోజుకు ఒక కప్పుకు మించి తినరాదు. తింటే సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశాలు ఉంటాయి. పొట్టలో అసౌకర్యం ఏర్పడుతుంది. కొందరికి పైనాపిల్ పండ్లలో ఉండే బ్రొమెలెయిన్ పడదు. వికారం, వాంతులను కలగజేసే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు కూడా ఈ పండ్లను తినకూడదు

# ఈ సీజన్‌లో అల్లం టీని రోజూ 2 సార్లు తాగాలి.. ఎందుకంటే..?

వర్షాకాలం కారణంగా చాలా మంది శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ, గొంతు నొప్పి వంటి సమస్యలు చాలా మందికి వస్తున్నాయి. వర్షాకాలం కారణంగా చాలా మంది శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ, గొంతు నొప్పి వంటి సమస్యలు చాలా మందికి వస్తున్నాయి. అయితే ఈ సమస్యలకు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఒక పదార్థంతోనే వీటికి చెక్ పెట్టవచ్చు. అదే.. అల్లం. దీన్ని మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. దీంతో వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఆయుర్వేద ప్రకారం అల్లం ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. పలు ఔషధాల తయారీలోనూ దీన్ని ఉపయోగిస్తారు. అల్లంతో టీ తయారు చేసుకుని తాగితే ఈ సీజన్‌లో ఎన్నో లాభాలు కలుగుతాయి. ఒక పాత్రలో తగినంత నీళ్లను తీసుకుని అందులో కొద్దిగా తురిమిన అల్లాన్ని వేసి 10 నిమిషాల పాటు మరిగించాలి. తరువాత వడకట్టి గోరు వెచ్చగా ఉన్నప్పుడు అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగేయాలి. ఇలా అల్లం టీని రోజుకు 2 సార్లు ఉదయం. సాయంత్రం తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.వికారం, జీర్ణ సమస్యలకు..అల్లం టీని తాగడం వల్ల వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యలు తగ్గిపోతాయి. ప్రయాణంలో వాంతులు కాకుండా ఉండాలన్నా లేదా గర్భిణీలు వాంతులను ఆపాలన్నా అల్లం టీని తాగితే ఉపశమనం లభిస్తుంది. క్యాన్సర్ కోసం కీమో థెరపీ చేయించుకునేవారికి తరచూ



సులభంగా కదులుతుంది. దీని వల్ల అజీర్తి ఉండదు. కడుపు ఉబ్బరం, గ్యాస్ తగ్గుతాయి. అల్లం టీని తాగితే జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి.

# మతిమరుపు సమస్య ఇబ్బందులకు గురి చేస్తుందా..? అయితే ఈ ఆహారాలను రోజూ తినండి..!



వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే మెదడు పనితీరు మందగిస్తుంది. దీంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గిపోతాయి. ఏ విషయంపై కూడా దృష్టి సారించలేకపోతుంటారు. ముఖ్యంగా మతిమరుపు సమస్య వస్తుంది. వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే మెదడు పనితీరు మందగిస్తుంది. దీంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గిపోతాయి. ఏ విషయంపై కూడా దృష్టి సారించలేకపోతుంటారు. ముఖ్యంగా మతిమరుపు సమస్య వస్తుంది. ఇది తీవ్రతరం అయితే అల్జీమర్స్‌కు దారి తీస్తుంది. అయితే కొందరు యుక్త వయస్సులో ఉన్నప్పటికీ మతిమరుపు సమస్యతో బాధపడుతుంటారు. మెదడు పనితీరు మందగించినట్లు అనిపిస్తుంది. దేనిపై కూడా ధ్యాస పెట్టలేకపోతుంటారు. ఏకాగ్రత లోపిస్తుంది. అలాంటి వారు కొన్ని రకాల ఆహారాలను తీసుకుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. మతిమరుపు అనేది పలు రకాల కారణాల వల్ల వస్తుంది. విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్ల లోపం ఉంటే ఈ సమస్య ఎదురవుతుంది. అందుకు గాను కొన్ని ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందా

**.చేపలు..**

చేపలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. అలాగే డోకోసాహెగ్జాఇనోయిక్ యాసిడ్ (డీహెచ్‌ఏ) కూడా ఉంటుంది. ఇవి మెదడు కణాలను నిర్మించేందుకు సహాయం చేస్తాయి. దీని వల్ల మెదడు, నాడీ మండల వ్యవస్థ కణాలు ఉత్తేజితం అవుతాయి. మెదడు పనితీరు మెరుగు పడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. వారంలో కనీసం 2 సార్లు చేపలను తింటుంటే మతిమరుపు సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే మనకు అనేక రకాల బెర్రీ పండ్లు సైతం అందుబాటులో ఉన్నాయి. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, బ్లాక్ బెర్రీలు, రాస్ప్‌బెర్రీలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఈ బెర్రీ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, ఆంథో సయనిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కూడా కలిగి ఉంటాయి. ఇవి మెదడుపై పడే ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో మెదడు కణాలు వాపులకు గురి కాకుండా ఉంటాయి. మెదడు కణాలు ఉత్తేజితం చెంది ఆరోగ్యంగా ఉంటాయి. దీని వల్ల మెదడు చురుగ్గా మారుతుంది. మతిమరుపు తగ్గుతుంది.

**ఆకుకూరలు..**

ఆకుపచ్చని కూరగాయలు, ఆకుకూరలను మెదడుకు అద్భుతమైన ఆహారంగా చెప్పవచ్చు. పాలకూర ఈ జాబితాలో ప్రథమ స్థానంలో నిలుస్తుంది. ఇందులో విటమిన్ కె, లుటీన్, ఫోలేట్, బీటా కెరోటిన్ అధికంగా ఉంటాయి. ఇవి మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తాయి. మెదడు కణాలను నిర్మించేందుకు సహాయం చేస్తాయి. దీంతో జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మతిమరుపు తగ్గిపోతుంది. అలాగే వాల్ నట్స్, బాదంపప్పు, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలను రోజూ తింటున్నా కూడా ఎంతో మేలు జరుగుతుంది. వీటిల్లో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది మెదడు కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. మెదడు కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. వీటిల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, జింక్, మెగ్నిషియం, కాపర్, ఐరన్ వంటి పోషకాలు నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. మతిమరుపు సమస్య తగ్గేలా చేస్తాయి.

**కోడిగుడ్డు..**

రోజూ ఒక కోడిగుడ్డును తింటే ఆరోగ్యంగా ఉండవచ్చని, ఎలాంటి రోగాలు రావని వైద్యులు చెబుతుంటారు. అయితే రోజుకు ఒక గుడ్డును తింటే మెదడు సైతం ఆరోగ్యంగా ఉంటుంది. యాక్టివ్‌గా పనిచేస్తుంది. కోడిగుడ్లలో కోలిన్ ఉంటుంది. ఇది అసిటైల్ కోలిన్ అనే న్యూరోట్రాన్స్‌మిటర్‌ను ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. గుడ్లలో ఉండే విటమిన్లు బి6, బి12, ఫోలేట్ వయస్సు మీద పడడం వల్ల మెదడు కణాలు క్షీణించే రేటును తగ్గిస్తాయి. దీంతో మెదడు ఎల్లప్పుడూ ఉత్తేజంగా ఉంటుంది. మతిమరుపు తగ్గిపోతుంది. అయితే కోడిగుడ్డులో ఉండే పచ్చని సొనను తింటేనే ఈ లాభాలు కలుగుతాయి. అలాగే పసుపు కూడా మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పసుపు కలిపిన పాలను తాగుతుంటే మెదడు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా మెదడు కణాలు నిర్మాణమవుతాయి. దీంతో మతిమరుపు తగ్గుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. ఇలా పలు ఆహారాలను తరచూ తీసుకుంటుంటే మతిమరుపు సమస్యను తగ్గించుకోవచ్చు

# అసలు మునగాకులను ఎలా తినాలి..? వీటిలో ఏమేం లాభాలు కలుగుతాయి..?



కూరగాయలు, ఆకుకూరలు అంటే మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నవే కనిపిస్తాయి. కానీ మన చుట్టూ పరిసరాల్లో ఉండే వాటి గురించి అంతగా ఆలోచించం. నిజానికి అలాంటి కూరగాయలు లేదా ఆకుకూరల్లోనే అనేక ఔషధ గుణాలు ఉంటాయి. కూరగాయలు, ఆకుకూరలు అంటే మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నవే కనిపిస్తాయి. కానీ మన చుట్టూ పరిసరాల్లో ఉండే వాటి గురించి అంతగా ఆలోచించం. నిజానికి అలాంటి కూరగాయలు లేదా ఆకుకూరల్లోనే అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అలాంటి వాటిల్లో మునగాకులు కూడా ఒకటి అని చెప్పవచ్చు. వీటిని బయట మార్కెట్‌లో విక్రయించరు. అలా అని చెప్పి వీటిని తినకూడదు అని కాదు, తినవచ్చు, కానీ వాటిని తినాలని చెప్పి చాలా మందికి అవగాహన లేదు, ఆయుర్వేదం దీని గురించి చాలా స్పష్టంగా వివరించింది. మునగాకులు ఏకంగా 300కు పైగా రోగాలను నయం చేస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతుంటారు. అయితే మునగాకులు ఆరోగ్యకరమైనవి అని తెలుసు కానీ వాటిని ఎలా తినాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు ఆయుర్వేద వైద్యులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**మునగాకుల పొడి..**

మునగాకులను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని ఉపయోగించవచ్చు. దీన్ని మీరు రోజూ తాగే జ్యూస్‌లలో, స్మూతీల వంటి వాటిలో కలిపి తీసుకోవచ్చు. రోజుకు 1 నుంచి 2 టీస్పూన్ల మునగాకు పొడిని వాడితే సరిపోతుంది. ఒక గ్లాస్ యాపిల్ లేదా నారింజ పండ్ల జ్యూస్‌లోనూ ఈ పొడిని కలిపి తీసుకోవచ్చు. సలాడ్స్, రోస్ట్ చేయబడిన కూరగాయలు, పాస్తా, కోడిగుడ్లపై ఈ పొడిని చల్లి తినవచ్చు. సూప్‌లు, చారు, రసం వంటి వాటిల్లోనూ కలిపి తీసుకోవచ్చు. మునగాకుల పొడితో టీ తయారు చేసి తాగవచ్చు. వేడి నీటిలో మునగాకుల పొడిని కలిపి 5 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత నీటిని వడకట్టి అందులో రుచికోసం తేనె, నిమ్మరసం కలిపి తాగవచ్చు. మీరు తినే గోధుమ బ్రెడ్ వంటి వాటిపై కూడా ఈ పొడిని చల్లి తినవచ్చు. పెరుగు, ఓట్‌మీల్, చియా విత్తనాలతోనూ కలిపి తినవచ్చు.

**మునగాకులు..**

మీరు తినే సలాడ్స్‌లో మునగాకులను నేరుగా కలిపి తినవచ్చు. రోజూ చేసుకునే కూరల్లోనూ మునగాకులను కొద్దిగా వేయవచ్చు. సూప్‌లలోనూ మునగాకులను వేసి తీసుకోవచ్చు. ఈ విధంగా మునగాకులను లేదా వాటి పొడిని తీసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. అయితే పొడి రూపంలో తీసుకుంటే 1 లేదా 2 టీస్పూన్లకు మించకూడదు. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ సంభవించే అవకాశాలు ఉంటాయి. ఇక మునగాకుల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి. మునగాకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఈ ఆకుల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును పెంచడంతోపాటు రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారేలా చేస్తుంది. పాలు, పాలకూర వంటి వాటి కన్నా మునగాకుల్లోనే కొన్ని వందల రెట్ల క్యాల్షియం ఎక్కువగా ఉంటుంది.

**లాభాలు..**

క్లోరోజెనిక్ యాసిడ్, బీటా కెరోటిన్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రాకుండా నివారిస్తాయి. కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు రోజూ మునగాకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ ఆకులను తినడం వల్ల లేదా పొడిని వాడడం వల్ల షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా మునగాకులను తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు

తొలివార్త
శనివారం 24 - 10 - 2026

# పెట్రోల్, డీజిల్ ధరల బాదుడు తప్పదా

**ఒకే ఒక్క వార్తతో 113 డాలర్లు దాటిన బ్రెంట్ క్రూడ్..**



గల్ఫ్ ప్రాంతంలో ముదురుతున్న యుద్ధ భయాలు, సౌదీ అరేబియాలోని చమురు మౌలిక సదుపాయాలు, ఓడరేవులపై యెమెన్ హౌతీల దాడులతో అంతర్జాతీయ ఇంధన విపణిలో ముడి చమురు ధరలు రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. శుక్రవారం (అక్టోబర్ 23) నాటి ట్రేడింగ్‌లో గ్లోబల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ 0.36 శాతం పెరిగి బ్యారెల్‌కు వి113.58 డాలర్లకు చేరుకోగా, యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ 0.33 శాతం లాభంతో బ్యారెల్‌కు వి99.80 వద్ద ముగిసింది. దీంతో ముడి చమురు ధరలు వరుసగా మూడో వారం కూడా భారీ లాభాల బాటను పట్టాయి. సౌదీ అరేబియాలోని ఎర్ర సముద్రపు కీలక ఓడరేవు 'యాన్బు'తో పాటు ధహ్రాన్‌లోని సౌదీ అరామ్‌కో ప్రధాన కార్యాలయం, షైబా చమురు క్షేత్రం, కింగ్ ఫహద్ విమానాశ్రయం లక్ష్యంగా హౌతీలు క్షిపణి, డ్రోన్ దాడులు చేయడంతో పశ్చిమ ఆసియా నుంచి సరఫరా అంతరాయాలపై ఆందోళనలు తీవ్రమయ్యాయి. దాడుల ముప్పుతో అరామ్‌కో ఉద్యోగులను వర్క్-ఫ్రమ్-హోమ్‌కు మళ్లించినట్లు కథనాలు వెలువడ్డాయి. గతేడాది ఫిబ్రవరి చివరిలో ప్రారంభమై తొమ్మిదో నెలకు చేరిన అమెరికా-ఇరాన్ యుద్ధ భయాల వల్ల ఈ ఏడాది బ్రెంట్ క్రూడ్ ధర ఏకంగా 85 శాతానికి పైగా పెరిగింది. వచ్చే నెల అమెరికా మధ్యంతర ఎన్నికల అనంతరం ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ఉమ్మడిగా మరింత విరుచుకుపడే అవకాశం ఉందనే వార్తలు క్రూడ్‌కు మరింత సెగను తెచ్చాయి. యూఎస్ మార్కెట్లో ఏఐ స్టాక్స్ విధ్వంసం - వి800 బిలియన్లు గోవిందా! అటు అమెరికా మార్కెట్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంబంధిత టెక్నాలజీ షేర్లలో మునుపెన్నడూ లేని రీతిలో భారీ సెల్-ఆఫ్ (అమ్మకాల పరంపర) చోటుచేసుకుంది. టెక్ దిగ్గజం మెటా ఫలితాల్లో ఖర్చులు విపరీతంగా పెరిగినట్లు ప్రకటించడం, లిస్టింగ్ తర్వాత తొలిసారిగా ప్రతికూల ఫ్రీ క్యాష్ ఫ్లో నమోదు కావడంతో ఆ స్టాక్ 7 శాతం కుప్పకూలింది. స్టాక్ మార్కెట్ టుడే.. ఇన్వెస్టర్లకు చిగురిస్తున్న ఆశలు.. ఈ రోజు లాభాల్లో ట్రేడ్ అవుతుందంటున్న నిపుణులు.. మెటా దెబ్బతో అమెజాన్, మైక్రోసాఫ్ట్, ఆల్ఫాబెట్, ఎన్విడియాతో సహా ఐదు బడా టెక్ దిగ్గజాల మార్కెట్ విలువ ఒక్కరోజే ఏకంగా వి800 బిలియన్లు ఆవిరైపోయింది. నాస్‌డాక్ 100 సూచీ 2.9% క్షీణించగా (జూన్ తర్వాత అతిపెద్ద రోజువారీ పతనం), సెమీకండక్టర్ సూచీ 6.7% పడిపోయింది. ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ ఏఐ మౌలిక వసతులకు డిమాండ్ ఉన్నప్పటికీ మూలధన కొరత తీవ్రంగా ఉందనడం ఇన్వెస్టర్లలో ఆందోళనను పెంచింది. ఈక్విటీల్లో విక్రయాల భయంతో ఇన్వెస్టర్లు అమెరికా బాండ్ల వైపు మళ్లడంతో యుఎస్ 10-సంవత్సరాల ట్రెజరీ ఈల్డ్ నెల రోజుల్లో తొలిసారిగా 5% కంటే దిగువకు పడిపోయి పెట్టుబడి దారులకు కొంత ఉపశమనం అందించింది. శుక్రవారం ఉదయం ఆసియా మార్కెట్లు ఒత్తిడిలో కొనసాగుతుండగా (దక్షిణ కొరియా కోస్పి 2% క్షీణించింది), గిఫ్ట్ నిఫ్టీ 100 పాయింట్లకు పైగా లాభంతో ట్రేడవుతుండటం భారత స్టాక్ మార్కెట్లకు సానుకూల ఆరంభాన్ని సూచిస్తోంది. అయినప్పటికీ బ్యారెల్‌కు వి113 దాటిన చమురు మంటలు భారత ద్రవ్యోల్బణాన్ని, రూపాయినీ ఒత్తిడిలోకి నెట్టే ప్రమాదముంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# భారీగా పడిపోయిన స్మార్ట్ ఫోన్ కొనుగోళ్లు.. కారణం ఇదే..!



స్మార్ట్ ఫోన్ల ధరలు భారీగా పెరుగుతున్నాయి. గత సంవత్సరం నుంచి ఈ ఫోన్ల ధరలు రెండు, మూడు నెలలకు ఒకసారి పెరుగుతున్నాయి. దీంతో స్మార్ట్ ఫోన్లు కొనుగోలు చేయడం తగ్గించారు. దీంతో భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్ పదేళ్ల కనిష్టానికి పడిపోయినట్లు నివేదికలు పేర్కొన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో దేశీయంగా స్మార్ట్‌ఫోన్ షిప్‌మెంట్లు వార్షిక ప్రాతిపదికన 26 శాతం తగ్గి 3.58 కోట్ల యూనిట్లకు తగ్గాయి. 2016 తర్వాత మూడో త్రైమాసికంలో ఇదే అత్యల్ప స్థాయి అని మార్కెట్ పరిశోధనా సంస్థ ఓమ్డియా విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ఫోన్ల ధరలు పెరగడం, వినియోగదారులు ఖర్చుల విషయంలో ఆచితూచి వ్యవహరించడం, పాత ఫోన్ల స్థానంలో కొత్తవి కొనుగోలు చేసే డిమాండ్ (రీప్లేస్‌మెంట్) తగ్గడం ఇందుకు ప్రధాన కారణాలుగా నివేదిక వివరించింది. ఆన్‌లైన్ విక్రయాలు బలహీనపడటం, ఈ ఏడాది దీపావళి ఆలస్యం కావడం వల్ల సెప్టెంబర్ లో జరగాల్సిన ఆఫ్‌లైన్ పండుగ స్టాకింగ్ అక్టోబర్‌కు వాయిదా పడటం త్రైమాసిక వాల్యూమ్‌ల పతనానికి కారణమైందని విశ్లేషిస్తున్నారు. స్మార్ట్ ఫోన్ల కొనుగోలు తగ్గినప్పటికీ.. శామ్‌సంగ్ అగ్రస్థానంలో కొనసాగుతోంది. శామ్‌సంగ్ 67 లక్షల యూనిట్ల షిప్‌మెంట్లతో 19 శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకుంది. గత ఏడాదితో పోలిస్తే షిప్‌మెంట్స్ దాదాపు 1 శాతం తగ్గినా, 2024 తొలి త్రైమాసికం తర్వాత తొలిసారి మొదటి స్థానం కైవసం చేసుకోవాలి. గెలాక్సీ ఏ07, ఏ17, ఏ27 మోడళ్లతో పాటు గెలాక్సీ ఎస్26 సిరీస్, కొత్త ఫోల్డబుల్ ఫోన్లు శాంసంగ్‌కు కలిసొచ్చాయని వివరించింది. బ్యాంక్ క్యాష్‌బ్యాక్, ఎక్స్ఛేంజ్ ఆఫర్లు, దీర్ఘకాలిక ఫైనాన్సింగ్ సదుపాయాలు షిప్‌మెంట్ వృద్ధికి తోడ్పడ్డాయి. చైనా బ్రాండ్లలో వివో షిప్‌మెంట్‌లు అత్యధికంగా 34 శాతం పడిపోయి 64 లక్షలకు (6.4 మిలియన్లు) చేరాయి. ఒప్పో (49 లక్షలు), షావోమీ (47 లక్షలు) యూనిట్లు విక్రయించాయి. ధరల పెరుగుదల అంచనాల నేపథ్యంలో ఛానెల్ స్టాకింగ్ జరగడం ఐఫోన్ 17, 16 మోడళ్లకు స్థిరమైన డిమాండ్ కొనసాగుతోంది. యాపిల్ 39 లక్షల (3.9 మిలియన్లు) షిప్‌మెంట్స్‌తో టాప్-5 జాబితాలో కొనసాగుతోది. త్రైమాసికం చివరిలో విడుదలైన ఐఫోన్ 18 ప్రో, ప్రో మాక్స్ లాంచ్‌లు, నో-కాస్ట్ ఈఎంఐ ఆఫర్లు యాపిల్‌కు ఊపునిచ్చాయి. సాధారణంగా ఆన్‌లైన్ పండుగ సేల్స్ కోసం సెప్టెంబర్ నెలలోనే నిల్వలు సిద్ధం చేసుకుంటారని పేర్కొంది. అయితే ఈసారి కొత్తగా ప్రత్యేక లాంచ్‌లు లేకపోవడం, బడ్జెట్ ధరలలో ఫోన్ల లభ్యత తగ్గడం వల్ల ఆన్‌లైన్ ఛానెళ్లకు లభించే సాంప్రదాయ పండుగ ప్రయోజనం దెబ్బతిందని వివరించింది. ఇది ప్రధానంగా ఆన్‌లైన్ విక్రయాలపై ఆధారపడే చైనీస్ బ్రాండ్లను దెబ్బతీసింది. ఫలితంగా వారి సంయుక్త మార్కెట్ వాటా 75 శాతం నుంచి 68 శాతానికి తగ్గింది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందిస్తోన్న పీసీ జ్యువెల్లర్..!




పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య విస్తృత మార్కెట్ బలహీనత ఉన్నప్పటికీ 2026లో పీసీ జ్యువెలర్ పెట్టుబడిదారులకు భారీ రాబడి ఇచ్చింది. ఈ షేరు సంవత్సరాన్ని గందరగోళంగా ప్రారంభించినప్పటికీ, ద్వితీయార్థంలో అది ఊపందుకుంది. గరిష్ఠ స్థాయిలను తాకడం కొనసాగింది. దీనికి మద్దతుగా వరుస సానుకూల పరిణామాలు ఉన్నాయి. గురువారం నాటి ట్రేడ్‌లో కంపెనీ సెప్టెంబర్-త్రైమాసిక పనితీరును ప్రకటించిన ఒక రోజు తర్వాత స్టాక్ తాజా ఒక సంవత్సరం గరిష్ట స్థాయి రూ.20.10ని తాకింది. ఈ నెలలో ఇప్పటివరకు స్టాక్ 36 శాతం లాభపడింది. వరుసగా నాల్గో నెలకు తన విజయ పరంపరను కొనసాగించడానికి సిద్ధంగా ఉంది.ఈ స్టాక్ ఈ సంవత్సరం 90 శాతం రాబడి ఇవ్వగా.. 2025లో 40 శాతం పతనం అయింది. బంపర్ ర్యాలీ తర్వాత కూడా కొనుగోలుకు అనుకూలమైందగా ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. బలమైన కొనుగోళ్ల ఊపును సూచిస్తోందని ఛాయిస్ బ్రోకింగ్‌లోని టెక్నికల్ రీసెర్చ్ వీపీ సచిన్ గుప్తా చెప్పారు. బలమైన వాల్యూమ్‌ల మద్దతుతో రూ.20 కంటే ఎక్కువ ఉన్న నిరంతర బ్రేక్‌అవుట్ మరింత అప్‌సైడ్‌ని సూచిస్తుందన్నారు. వీక్లీ చార్ట్‌లో షేరు 17.22% పెరిగి రూ.19.50 వద్ద ట్రేడవుతోంది. దీంతో పాటు వాల్యూమ్‌లు గణనీయంగా పెరిగాయి. ఇది దాని 50-వారాల ఎక్స్‌పోనెన్షియల్ మూవింగ్ యావరేజ్ రూ.11.37, 200-వారాల జుహీూ రూ.9.74 వద్ద బాగా ట్రేడ్ అవుతోంది. పీసీ జ్యువెలర్ గత సంవత్సరం ఇదే కాలంలోని రూ.210 కోట్ల నుంచి సెప్టెంబర్ త్రైమాసిక కోట్లకు నికర లాభం 58 శాతం పెరిగి రూ.331కి చేరుకుంది. పండుగలు, పెళ్లిళ్ల సీజన్‌లో వినియోగదారుల డిమాండ్‌ను కొనసాగించడం వల్ల, కార్యకలాపాల ద్వారా దాని ఏకీకృత రాబడి 28 శాతం పెరిగి రూ.825 కోట్ల నుంచి రూ. 1,054 కోట్లకు చేరుకుంది. ఆపరేటింగ్ స్థాయిలో కంపెనీ ఎబిట్డా రూ.309 కోట్ల వద్ద ఉంది. ఇది అంతకు ముందు ఏడాది రూ.178 కోట్ల నుంచి పెరిగింది. అయితే దాని ఎబిట్డా మార్జిన్ 21.5 శాతం నుంచి 29.3 శాతాకి మెరుగుపడింది. ఇది కంపెనీ 2 ఆదాయాల ఫైలింగ్ ప్రకారం మెరుగైన కార్యాచరణ సామర్థ్యం, బలమైన అమ్మకాల వృద్ధిని ప్రతిబింబిస్తుంది. త్రైమాసికంలో కంపెనీ మొత్తం 14 కన్సార్టియం బ్యాంకులకు షెడ్యూల్ కంటే ముందే బకాయిలు చెల్లించిన తర్వాత రుణ రహిత స్థితిని సాధించింది. ఇదిలా ఉండగా కంపెనీ యాజమాన్యంలోని అవుట్‌లెట్‌లు, అసెట్-లైట్ ఫ్రాంచైజ్ మోడల్‌ల మిశ్రమం ద్వారా రాబోయే 12-18 నెలల్లో టైర్ , టైర్ మరియు టైర్ నగరాల్లో 100 పెద్ద-ఫార్మాట్ షోరూమ్‌లను తెరవాలని కంపెనీ యోచిస్తోంది. ఈ కంపెనీ తన అప్పులు చెల్లించుకుంటూ వస్తోంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# ఖాతాదారులకు షాక్.. ఛార్జీలు పెంచనున్న ఐసీఐసీఐ బ్యాంకు..!




ఐసిఐసిఐ బ్యాంక్ ఖాతాదారులకు షాక్ ఇవ్వనుంది. ఎంపిక చేసిన పొదుపు ఖాతాల సేవా ఛార్జీలను డిసెంబర్ 1 2026 నుంచి సవరించనుంది. దీనిలో భాగంగా కొన్ని నగదు లావాదేవీల ఖర్చును పెంచడంతో పాటు, విఫలమైన ఎలక్ట్రానిక్ డెబిట్ చెల్లింపులకు జరిమానాలను కూడా విధించనుంది. బ్రాంచ్‌లలో తరచుగా నగదు జమ చేసే లేదా విత్‌డ్రా చేసే కస్టమర్లు, లేదా వారి ఖాతాలకు పునరావృత చెల్లింపులు అనుసంధానించబడిన కస్టమర్లు, ఈ సవరించిన ఫీజుల విధానం వారి బ్యాంకింగ్ ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. సేవింగ్స్ అకౌంట్లలో క్యాష్ డిపాజిట్, విత్ డ్రా లావాదేవీలకు సంబంధించి ఛార్జీలను పెంచనుంది.బ్యాంక్ నిబంధనల ప్రకారం.. సేవింగ్స్ అకౌంట్ హోల్డర్లు నెలకు 3 ఉచిత క్యాష్ డిపాజిట్లు, 3 ఉచిత డబ్బు విత్‌డ్రాల్స్ చేసుకోవచ్చు. అలాగే డిపాజిట్లు, విత్‌డ్రాల్స్ రెండింటికీ సంబంధించి రూ. లక్ష వరకు ఉచిత నెలవారీ లావాదేవీల పరిమితిని బ్యాంక్ అలాగే కొనసాగిస్తోంది. సవరించిన షెడ్యూల్ ప్రకారం, నెలవారీ విలువ పరిమితిని దాటిన తర్వాత, బ్రాంచ్‌లు, క్యాష్ రీసైక్లర్ మెషీన్‌లలో నగదు డిపాజిట్లపై ఛార్జీ ప్రతి రూ. 1,000కి రూ. 3.50 నుంచి రూ. 4కి పెరుగుతుంది. బ్రాంచ్‌లలో నగదు విత్‌డ్రాయల్స్‌కు కూడా ఇదే సవరణ వర్తించనుంది. ఈ పరిమితిని దాటిన తర్వాత ప్రతి లావాదేవీకి రూ. 150 ఛార్జీ వర్తిస్తుంది. విడిగా నెలకు రూ. 1 లక్ష వరకు నగదు లావాదేవీలకు విలువ ఆధారిత ఛార్జీ లేకుండా అనుమతి ఉంది. విలువ పరిమితిని దాటిన తర్వాత ప్రతి రూ. 1,000కి రూ. 4 లేదా రూ. 150, ఈ రెండింటిలో ఏది ఎక్కువైతే ఆ ఛార్జీ వర్తిస్తుంది. ఒక లావాదేవీ నెలవారీ లావాదేవీల సంఖ్య, విలువ పరిమితులు రెండింటినీ దాటితే వర్తించే అధిక ఛార్జీ విధించనున్నారు. సవరించిన టారిఫ్ అంటే ప్రతి నగదు లావాదేవీకి రుసుము వర్తిస్తుందని కాదు. వర్తించే ఉచిత పరిమితుల్లో ఉన్న కస్టమర్లకు ఈ అదనపు ఛార్జీలు వర్తించవని బ్యాంక్ పేర్కొంది. తగినంత నిధులు లేకపోవడం వంటి ఆర్థిక కారణాల వల్ల జరిగే ఎలక్ట్రానిక్ క్లియరింగ్ సర్వీస్ ( నేషనల్ ఆటోమేటెడ్ క్లియరింగ్ హౌస్ డెబిట్ రిటర్న్‌లపై విధించే జరిమానాలను కూడా బ్యాంక్ సవరించనుంది. డిసెంబర్ 1 నుంచి మొదటి రిటర్న్‌పై ఛార్జీ రూ. 500గా ఉంటుంది. అయితే అదే మాండేట్ కింద రెండో, మూడవ రిటర్న్‌లపై ఒక్కొక్కదానికి రూ. 550 చొప్పున జరిమానా విధించనున్నారు. ఒకే మాండేట్ కోసం బ్యాంక్ నెలకు గరిష్టంగా మూడు సార్లు ఛార్జీలను వసూలు చేయవచ్చు. లోన్ ఇతర ఆటోమేటిక్ డెబిట్‌లతో సహా, వారి పొదుపు ఖాతాలకు అనుసంధానించబడిన పునరావృత చెల్లింపులు ఉన్న కస్టమర్లకు ఈ జరిమానాలు వర్తిస్తాయి. నిర్ణీత డెబిట్ తేదీకి ముందు తగినంత నిధులను నిర్వహించడం ఈ ఛార్జీలను నివారించడంలో ఇది సహాయపడనుంది.

# ధనాధన్ ధీర్.. 17 ఏళ్ల రికార్డు బద్దలు!

**కివీస్‌తో తొలి టీ20లో మెరిసిన నమన్ ధీర్**

**15 బంతుల్లో 42 పరుగులు చేసి 17 ఏళ్ల రికార్డును బ్రేక్ చేసిన ఆల్‌రౌండర్**

**విజయవంతమైన ఛేజింగ్‌లో 7వ స్థానంలో అత్యధిక స్కోరు సాధించిన భారత బ్యాటర్‌గా గుర్తింపు**

**గతంలో ఈ రికార్డు ఇర్ఫాన్ పఠాన్ (33 నాటౌట్) పేరిట**

**టీ20ల్లో భారత్‌కు ఇదే అత్యధిక విజయవంతమైన ఛేజింగ్**




భారత యువ ఆల్‌రౌండర్ నమన్ ధీర్ తన మెరుపు ఇన్నింగ్స్‌తో 17 ఏళ్ల నాటి రికార్డును బద్దలుకొట్టాడు. న్యూజిలాండ్‌తో క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో 15 బంతుల్లోనే 42 పరుగులు చేసి అజేయంగా నిలిచిన ధీర్, భారత్‌కు చారిత్రక విజయాన్ని అందించాడు. ఈ గెలుపుతో టీమిండియా టీ20 క్రికెట్‌లో తమ అత్యధిక లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించి సరికొత్త చరిత్ర సృష్టించింది.226 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఓపెనర్లు మంచి ఆరంభాన్ని ఇచ్చినా, మధ్యలో వికెట్లు కోల్పోవడంతో భారత్ కష్టాల్లో పడింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన నమన్ ధీర్, తన విధ్వంసకర బ్యాటింగ్‌తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. 280 స్ట్రైక్ రేట్‌తో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో చెలరేగిపోయాడు. దీంతో మరో రెండు బంతులు మిగిలి ఉండగానే భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది.ఈ ఇన్నింగ్స్‌తో ధీర్ ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. టీ20ల్లో విజయవంతమైన ఛేజింగ్‌లో 7వ స్థానం లేదా అంతకంటే దిగువన బ్యాటింగ్ చేసి అత్యధిక స్కోరు సాధించిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఇంతకుముందు ఈ రికార్డు మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ పేరిట ఉండేది. పఠాన్ 2009లో శ్రీలంకపై 33 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇప్పుడు ఆ రికార్డును నమన్ ధీర్ అధిగమించాడు.

# స్మృతి మంధాన కెప్టెన్సీలో కొత్త ప్రయాణం.. వడోదరలో నేడు తొలి వన్డే

**నేటి నుంచి భారత్, జింబాబ్వే మహిళల వన్డే సిరీస్**

**ఐసీసీ ఉమెన్స్ ఛాంపియన్‌షిప్‌లో టీమిండియాకు ఇదే తొలి మ్యాచ్**

**పూర్తిస్థాయి వన్డే కెప్టెన్‌గా స్మృతి మంధానకు మొదటి సిరీస్**

**వడోదర వేదికగా మ్యాచ్.. ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్న భారత్**




2029 ప్రపంచకప్ క్వాలిఫికేషన్‌లో భాగంగా భారత మహిళల క్రికెట్ జట్టు తన ప్రయాణాన్ని ప్రారంభించబోతోంది. ఐసీసీ ఉమెన్స్ ఛాంపియన్‌షిప్ (2025-29) సైకిల్‌లో భాగంగా జింబాబ్వేతో మూడు వన్డేల సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ శుక్రవారం వడోదరలోని కోటంబి బీసీఏ స్టేడియంలో జరగనుంది. ఈ డే-నైట్ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుంది.ఇటీవల ముగిసిన టీ20 సిరీస్‌ను 3-0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసిన ఉత్సాహంతో భారత జట్టు ఈ వన్డే సిరీస్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. పూర్తిస్థాయి వన్డే కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత స్మృతి మంధానకు ఇదే తొలి సిరీస్ కావడం విశేషం. భారత జట్టు చివరిసారిగా ఈ ఏడాది మార్చిలో ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ ఆడి 0-3తో ఓటమిపాలైంది. ఈ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడని ఏకైక జట్టు టీమిండియానే. ఈ సిరీస్‌లో లభించే పాయింట్లు 2029 ప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధించడంలో కీలకపాత్ర పోషిస్తాయి.కెప్టెన్ స్మృతి మంధాన అద్భుతమైన ఫామ్‌లో ఉంది. 2025లో ఆమె 23 వన్డేల్లో ఐదు సెంచరీలతో 1,362 పరుగులు చేసింది. చివరి టీ20లో కేవలం 41 బంతుల్లోనే 91 పరుగులు చేసిన మాజీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ తిరిగి ఫామ్‌లోకి రావడం జట్టుకు పెద్ద బలం. వీరితో పాటు షఫాలీ వర్మ, వైస్-కెప్టెన్ దీప్తి శర్మలతో బ్యాటింగ్ లైనప్ పటిష్టంగా కనిపిస్తోంది. అయితే, పనిభారం కారణంగా స్టార్ పేసర్ రేణుకా సింగ్‌కు విశ్రాంతి ఇచ్చారు. ఆమె స్థానంలో జింటిమణి కలిత జట్టులోకి వచ్చింది. టీ20 సిరీస్‌లో 6 వికెట్లతో రాణించిన నందిని శర్మ ఈ మ్యాచ్‌తో వన్డే అరంగేట్రం చేసే అవకాశాలున్నాయి.మరోవైపు, ర్యాంకింగ్స్‌లో వెనుకబడినప్పటికీ జింబాబ్వే జట్టును తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. ఇటీవలే వెస్టిండీస్‌పై తమ చరిత్రలోనే తొలి వన్డే విజయం సాధించి ఆత్మవిశ్వాసంతో ఉంది. కెప్టెన్ జోసెఫిన్ ఎన్‌కోమో నేతృత్వంలోని ఆ జట్టు, టీ20 సిరీస్‌లో చూపిన ప్రతిఘటనను వన్డేల్లోనూ కొనసాగించాలని భావిస్తోంది. కోటంబి పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలించే అవకాశం ఉండగా, రెండో ఇన్నింగ్స్‌లో మంచు ప్రభావం చూపవచ్చు. సిరీస్‌లోని మిగతా రెండు మ్యాచ్‌లు ఇదే వేదికపై అక్టోబర్ 25, 28 తేదీల్లో జరుగుతాయి.

# కొత్త పల్సర్ ఎన్250ఎస్ఎస్ వచ్చేసింది.. ధర రూ.1.59 లక్షలు, ఫీచర్లు అదుర్స్



బజాజ్ ఆటో భారత మార్కెట్లో కొత్త పల్సర్ ఎన్250ఎస్ఎస్ బైక్‌ను విడుదల చేసింది. దీని ఎక్స్‌షోరూమ్ ధరను రూ.1,59,406గా నిర్ణయించింది. ఇప్పటికే మార్కెట్లో ఉన్న పల్సర్ ఎన్250కి అప్‌డేటెడ్ వెర్షన్‌గా దీన్ని తీసుకొచ్చింది. ఇంజిన్, గేర్‌బాక్స్, డిస్‌ప్లే సహా పలు కీలక మార్పులు చేసింది. ముఖ్యంగా 6-స్పీడ్ గేర్‌బాక్స్, క్విక్‌షిఫ్టర్, 5 అంగుళాల టీఎఫ్‌టీ స్క్రీన్ వంటి ఫీచర్లు కొత్త బైక్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.డిజైన్ పరంగా పల్సర్ కుటుంబానికి చెందిన స్పోర్టీ రూపాన్ని కొనసాగించింది. బాడీపై పదునైన గీతలు, కొత్త పెయింట్ ఆప్షన్లు, తాజా గ్రాఫిక్స్ అందించారు. హెడ్‌ల్యాంప్ డిజైన్ మాత్రం సాధారణ ఎన్250 మోడల్‌కు దగ్గరగా ఉంది.ఇంజిన్ విషయానికి వస్తే.. ఇందులో 249 సీసీ ఎయిర్-కూల్డ్, ఆయిల్-కూల్డ్ ఇంజిన్‌ను అప్‌డేట్ చేశారు. నాలుగు వాల్వ్‌లతో పనిచేసే ఈ ఇంజిన్ 25 హెచ్‌పీ పవర్, 22 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. సాధారణ ఎన్250లో 24.5 హెచ్‌పీ పవర్, 21.5 ఎన్ఎం టార్క్ లభిస్తాయి. అంటే కొత్త మోడల్‌లో స్వల్పంగా పవర్, టార్క్ పెరిగాయి. పాత 5-స్పీడ్ గేర్‌బాక్స్ స్థానంలో 6-స్పీడ్ గేర్‌బాక్స్‌ను ఇచ్చారు. క్లచ్ ఉపయోగించకుండా గేర్లు పెంచేందుకు వీలుగా స్పోర్ట్స్ షిఫ్టర్ ఫీచర్‌ను కూడా స్టాండర్డ్‌గా అందించారు.ఫీచర్ల పరంగా కొత్త బైక్‌లో ఎలక్ట్రానిక్ థ్రాటిల్ బాడీని ప్రవేశపెట్టారు. ఇది ఏబీఎస్ మోడ్‌లతో కలిసి రైడింగ్ మోడ్‌లకు మద్దతు ఇస్తుంది. అయితే, ఆయా మోడ్‌ల పూర్తి వివరాలను కంపెనీ వెల్లడించలేదు. పాత ఎల్‌సీడీ డిస్‌ప్లే స్థానంలో గూగుల్ మ్యాప్స్ మిర్రరింగ్ సదుపాయం ఉన్న 5 అంగుళాల టీఎఫ్‌టీ స్క్రీన్‌ను ఇచ్చారు. ఇందులో ల్యాప్ టైమర్, వాహన పత్రాలను భద్రపరిచే సదుపాయం కూడా ఉంది. అడ్జస్టబుల్ లివర్లు, యూఎస్‌బీ టైప్-సీ ఛార్జింగ్ పోర్ట్, హజార్డ్ స్విచ్, అకస్మాత్తుగా బ్రేకులు వేసినప్పుడు హెచ్చరించే పానిక్ బ్రేక్ అలర్ట్ ఫీచర్లను జోడించారు. సాధారణ పల్సర్ ఎన్250తో పోలిస్తే ఈ కొత్త మోడల్ ధర రూ.14,000 ఎక్కువ.



# సిల్వర్ జూబ్లీ దిశగా...

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో సిల్వర్ జూబ్లీ దిశగా ప్రయాణం కొనసాగిస్తున్నారు హీరో ప్రభాస్. 'ఈశ్వర్' (2002) సినిమాతో మొదలైన ప్రభాస్ సిల్వర్ స్క్రీన్ జర్నీ 24 ఏళ్లుగా బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు క్రియేట్ చేస్తూ సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ఆయన నటించిన తొలి చిత్రం 'ఈశ్వర్' 2002 నవంబరు 11న విడుదలై, హిట్‌గా నిలిచింది. ఈ లెక్కన నవంబరులో తన కెరీర్‌లో 25 ఏళ్ల మైల్‌స్టోన్‌లోకి (సిల్వర్ జూబ్లీ) అడుగుపెడుతున్న ప్రభాస్... వరుస భారీ పాన్ ఇండియా మూవీస్‌తో బిజీ బిజీగా దూసుకెళుతుండటం విశేషం. పాన్ ఇండియా స్టార్‌డమ్ దాటేసి, గ్లోబల్ స్థాయిలో ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న ప్రభాస్ పుట్టినరోజు నేడు (అక్టోబరు 23). 'బాహుబలి' (2015) సినిమాతో మొదలైన ప్రభాస్ పాన్ ఇండియా జర్నీ దిగ్విజయంగా కొనసాగుతోంది. ప్రభాస్ సినిమాలు బాలీవుడ్ స్టార్స్‌తో పోటీ పడేంతగా ఉత్తరాదిలోనూ వసూళ్లు సాధిస్తున్నాయి. 'బాహుబలి 2, కల్కి 2898 ఏడీ' సినిమాలతో రూ. వెయ్యి కోట్ల గ్రాస్ కలెక్షన్స్ రెండు సార్లు సాధించిన ఏకైక స్టార్ ప్రభాస్. ఓవర్‌సీస్ మార్కెట్‌లో పది మిలియన్లకు పైగా వసూళ్లను సాధించిన తొలి హీరోగా రికార్డ్ సాధించారు. ఇక కెరీర్‌లో 25 ఏళ్ల మైల్‌స్టోన్‌ని టచ్ చేయనున్న ప్రభాస్ హీరోగా దూసుకెళుతున్నారు. ఇందుకు నిదర్శనం ఈ హీరో డైరీలో ప్రస్తుతం నాలుగు సినిమాలు ఉండటమే. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్', హను రాఘవపూడి దర్శకత్వంలో 'ఫౌజీ', నాగ్ అశ్విన్ డైరెక్షన్‌లో 'కల్కి 2', ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్ 2' వంటి భారీ సినిమాలతో ప్రభాస్ ఫుల్ బిజీగా ఉన్నారు.

# స్త్రీల రాజ్యమేలుతున్న పెన్నూరు గడ్డపై పవర్ వార్.. కీర్తి సురేష్ 'అక్క' ట్రైలర్ అదుర్స్!





ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ తెరకెక్కించిన క్రైమ్ డ్రామా సిరీస్ 'అక్క' ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. నేషనల్ అవార్డు గ్రహీత కీర్తి సురేష్, టాలెంటెడ్ నటి రాధికా ఆప్టే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సిరీస్‌పై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. వైఆర్ఎఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ 7=ఖీ జుత్వత్ఖుఅఎవత్) నిర్మించిన ఈ సిరీస్‌కు ధర్మరాజ్ శెట్టి రచన, దర్శకత్వం వహించారు. పూర్తిగా మహిళల చేతుల్లో సాగే ఒక విభిన్న రాజ్యాన్ని, వారి మధ్య జరిగే పవర్ పాలిటిక్స్‌ను ఈ సిరీస్‌లో ఆవిష్కరించనున్నారు. అక్టోబర్ 30 నుంచి ఈ సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ట్రైలర్ చూస్తుంటే.. పెన్నూరు అనే కల్పిత రాజ్యంలో గత 800 ఏళ్లుగా కేవలం మహిళలదే పూర్తి ఆధిపత్యం. ఇక్కడ కుటుంబాలు, వ్యాపారాలు అన్నీ మహిళల కంట్రోల్‌లోనే ఉంటాయి. కుటుంబంలో అత్యున్నత అధికారం చెలాయించే మహిళను 'అక్క' అని పిలుస్తారు. ప్రేమకు, పెళ్లికి సంబంధించి ఈ సమాజం కొన్ని ప్రత్యేకమైన నిబంధనలను పాటిస్తుంది. అయితే, రుద్ర (రాధికా ఆప్టే) రాకతో ఈ వ్యవస్థలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకుంటాయి. రుద్ర అంచనాలు, ఆమె ఆశయాలు భవాని (కీర్తి సురేష్)తో తీవ్ర ఘర్షణకు దారితీస్తాయి. ఈ ఇద్దరు బలమైన మహిళల మధ్య జరిగే ఆధిపత్య పోరు, వంశాచారాన్ని కాపాడుకునే ప్రయత్నం వంటి అంశాల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఈ చిత్రంలో తన్వి అజ్మి, మహేష్ మంజ్రేకర్, అన్షుమన్ పుష్కర్, మోనికా పన్వార్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నెట్‌ఫ్లిక్స్, వైఆర్ఎఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ క్రైమ్ డ్రామా అక్టోబర్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 321' కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం



బ్రహ్మ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ మీద శాంతి కుమార్ చిలుముల, రామానుజ రెడ్డి వంగపాటి నిర్మాణంలో శాంతి కుమార్ చిలుముల తెరకెక్కించిన చిత్రం '321'. ఉప శీర్షిక లవ్ మ్యారేజ్ వర్సెస్ అరెంజ్డ్. ఈ సినిమాలో మోహిత్, లావణ్య జంటగా నటించారు. ఈ చిత్రాన్ని అక్టోబర్ 23న విడుదల చేయబోతోన్నారు.. ఈ క్రమంలో బుధవారం నాడు చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. అనంతరం చిత్రయూనిట్ మీడియాతో ముచ్చటించింది. ఈ కార్యక్రమంలో.. దర్శక, నిర్మాత శాంతి కుమార్ మాట్లాడుతూ .. 'నాకు ఈ జర్నీలో తోడుగా నిలిచిన మోహన్ గారు, మయూర్ పట్నాల, మర్రి రాజశేఖర్ రెడ్డి గారికి థాంక్స్. ఐటీ అనేది నా ప్రొఫెషన్, ఆర్ట్స్ అనేది నా ప్యాషన్. ఈ చిత్రంలోని ఆర్టిస్టులంతా కూడా అద్భుతంగా నటించారు. మాధవి గారి సహకారం ఎప్పటికీ మర్చిపోలేం. ఆమె ఇచ్చిన రిఫరెన్సులతోనే ఎంతో మంది ఆర్టిస్టుల్ని ఈ చిత్రంలో తీసుకున్నాం. కాల్విన్ జాయ్ మ్యూజిక్ బాగా వచ్చింది. మౌన శ్రీ గారు పాటలు రాయడమే కాకుండా ఈ సినిమాలో మంచి పాత్రను పోషించారు. మా సినిమా అద్భుతంగా వచ్చింది. కుటుంబ సమేతంగా చూసేలా మా చిత్రం ఉంటుంది. అక్టోబర్ 23న మా మూవీ రాబోతోంది. అందరూ చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.
నిర్మాత రామానుజ రెడ్డి మాట్లాడుతూ .. "నేను ఇండస్ట్రీలో చాలా మంది వద్ద అసిస్టెంట్ కెమెరామెన్‌గా పని చేశాను. శాంతి కుమార్ గారితో నాకు ఎన్నో ఏళ్ల నుంచి అనుబంధం ఉంది. ఈ మూవీతోనే నేను నిర్మాతగా పరిచయం కాబోతోన్నాను. ఈ సినిమా బాగుంటుంది. ఈ చిత్రాన్ని కచ్చితంగా అందరూ ఎంజాయ్ చేస్తారు' అని అన్నారు.
పబ్లిసిటీ డిజైనర్ వివా రెడ్డి మాట్లాడుతూ .. "321' టైటిల్, ఆ డిజైనింగ్‌లోనే కథ అంతా ఉంది. మూడు ముళ్లు, ఇద్దరు మనుషులు, ఒక జీవితం అని అర్థం వచ్చేలా డిజైన్ చేశాం. బ్రహ్మ ఆర్ట్ క్రియేషన్ లోగోని శాంతి కుమార్ గారు దగ్గరుండి డిజైన్ చేయించుకున్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన శాంతి కుమార్ గారికి థాంక్స్' అని అన్నారు.




# ఘనంగా డీఆర్ఆర్ ప్రొడక్షన్స్ తొలి చిత్రం ప్రారంభం

హైదరాబాద్: డీఆర్ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కనున్న తొలి చిత్రం 'ప్రొడక్షన్ నంబర్ 1' దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. డాక్టర్ దామోదర్ నేరేళ్ల తన డ్రీమ్ ప్రాజెక్టుగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శశాంక్ దువ్వూరు ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. రవి శివతేజ,భాస్కర్ పరమాత్ముని, సుబ్రహ్మణ్యం అల ప్రధాన పాత్ర ల్లో నటిస్తుండగా, నేహా పఠాన్ కథానాయికగా కనిపించనున్నారు. స్నేహం, ప్రేమ, కుటుంబ అనుబంధాలతో పాటు సైన్స్ ఫిక్షన్ అంశాలను మేళవిస్తూ విభిన్నమైన కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది.

**డ్రీమ్ ప్రాజెక్టుగా సినిమా నిర్మాణం**

ఇండియన్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ (ఐఏఎంఏ) వ్యవస్థాపకులు, సీఈఓ డాక్టర్ దామోదర్ నేరేళ్ల వైద్య రంగంలో విశేష సేవలందిస్తున్నారు. గత 26 ఏళ్లుగా యూకే, అమెరికాలో వైద్య వృత్తిలో కొనసాగుతున్న ఆయనకు సినిమాలపై చిన్నప్పటి నుంచే ప్రత్యేక ఆసక్తి ఉంది. మారుమూల గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్నారు. తన సినిమా ప్రయాణం గురించి నిర్మాత డాక్టర్ దామోదర్ నేరేళ్ల మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే సినిమాలంటే ఎంతో ఇష్టమని తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి నటించిన 'ఖైదీ' సినిమా చూడటానికి పాఠశాలకు వెళ్లకుండా వరంగల్ వెళ్లిన రోజులు కూడా ఉన్నాయని గుర్తుచేసుకున్నారు. ఇన్నాళ్లుగా తనలో ఉన్న సినిమా కలను నిజం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నానని, తన డ్రీమ్ ప్రాజెక్టు దసరా రోజున ప్రారంభం కావడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. దర్శకుడు శశాంక్ దువ్వూరు చెప్పిన కథ తనకు ఎంతగానో నచ్చిందని, ప్రేమ, స్నేహం, కుటుంబ విలువలతో పాటు మంచి సందేశాన్ని అందించే అంశాలు ఇందులో ఉన్నాయని వివరించారు. దర్శకుడిగా శశాంక్‌కు ఇది తొలి చిత్రమైనప్పటికీ, ఆయన ప్రతిభపై, కథపై పూర్తి నమ్మకం ఉందని పేర్కొన్నారు.

**వినోదంతో పాటు బలమైన కాన్సెప్ట్**

దర్శకుడు శశాంక్ దువ్వూరు మాట్లాడుతూ.. గతంలో రష్మిక మందన్న నటించిన 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశానని తెలిపారు. 'ఉల్టా' అనే షార్ట్‌ఫిలింను కూడా రూపొందించినట్లు వెల్లడించారు. ఇప్పుడు దర్శకుడిగా తన తొలి చిత్రాన్ని తెరకెక్కిస్తుండటం సంతోషంగా ఉందన్నారు. పైకి లైట్‌హార్టెడ్ ఎంటర్‌టైనర్‌లా కనిపించినప్పటికీ, ఈ సినిమాలో బలమైన కాన్సెప్ట్ ఉంటుందని చెప్పారు. ముగ్గురు యువకుల చుట్టూ తిరిగే కథలో వినోదంతో పాటు విభిన్నమైన అంశాలను ఆసక్తికరంగా ఆవిష్కరించనున్నట్లు వివరించారు.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040